# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 15-9-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 43 | పేజీలు 8 | వెల: రూ.1/-


## మూసీలో కాలుష్య వ్యర్థాలు

### అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఆందోళన

హైదరాబాద్,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): మూసీ నదిలో ప్రమాదకరమైన వ్యర్థాలను పారబోస్తున్నారని ఎంఐఎం ఎంఎల్ఎ అక్బరుద్దీన్ తెలిపారు. అసెంబ్లీలో బ్జడెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రశ్నోత్తరాల్లో అక్బరుద్దీన్ మాట్లాడారు. మూసీ నది కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదని, మూసీ నది ప్రక్షాళనకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. మూసీ నదిలో వ్యర్థాలతో భయంకరమైన రోగాలు పరిసర వాసులకు వస్తున్నాయని ప్రభుత్వానికి తెలియజేశారు. ఐటీ పరిశ్రమలో అద్భుత పురోగతి సాధించామని, ప్రభుత్వాన్ని, ఐటి మంత్రిని అభినందిస్తున్నామని ఎంఐఎం ఎంఎల్ఎ అక్బరుద్దీన్ ఒవైసి తెలిపారు. అలాగే తాగునీటరు కూడా కలుషితంగా తయారయ్యిందన్నారు. దీనిని నివారించాల్సి ఉందన్నారు. నీటి కాలుష్యం లేకుండా సరఫరా చేయాలన్నారు.

# ఐదేళ్లలో ఐటీ ఎగుమతులు రెట్టింపు చేశాం

- ఐటీఐఆర్‌కు కేంద్రం ఒక్కపైసా ఇవ్వలేదు
- వారు ఇవ్వకపోయినా ఐటీ అభివృద్ధి ఆగలేదు
- మన పాలసీలతో 17శాతం వృద్ధిని ఐటీ రంగంలో సాధించాం
- ఉత్తర, దక్షిణ హైదరాబాద్‌లో కూడా ఐటీని ప్రోత్సహిస్తున్నాం
- హైదరాబాద్ నలువైపులా ఐటీ కంపెనీలను విస్తరిస్తాం
- కరీంనగర్‌లో ఐటీ టవర్‌ను ప్రారంభించబోతున్నాం
- మహబూబ్‌నగర్ ఐటీ టవర్‌కు టెండర్ పూర్తైంది
- ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కూడా బీపీవో సంస్థలు ప్రారంభమయ్యాయి
- అసెంబ్లీలో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : గడిచిన ఐదేళ్లలో ఐటీ ఎగుమతులు రెట్టింపు చేశామని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఐటీ పరిశ్రమ బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో ఐటీ ఎగుమతుల విలువ రూ. 52 వేల కోట్లు కాగా, 2018-19 ఆర్థిక సంవత్సరం నాటికి వంద శాతానికి పైగా పెరిగి లక్షా 10వేల కోట్ల రూపాయాలకు చేరుకోవడం తెలంగాణ సాధించిన అద్భుత విజయానికి నిదర్శనమన్నారు. వచ్చే నెలలో కరీంనగర్‌లో ఐటీ టవర్‌ను ప్రారంభించబోతున్నామని, రాబోయే రోజుల్లో మహబూబ్‌నగర్‌లో కూడా ఐటీ టవర్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. యూపీఏ పదవీకాలం ముగుస్తున్న సమయంలో ఐటీఐఆర్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్) పాలసీని తీసుకువచ్చిందని, ఐటీఐఆర్ పాలసీ కింద యూపీఏ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఐటీఐఆర్ కొత్త ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. కేంద్రానికి దాదాపు పదిసార్లు నేరుగా కలిసి అడిగామని, లేఖలు రాశామని అన్నారు. నాటి కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం సమాచారం ఇవ్వనందుకే ఐటీఐఆర్ ఇవ్వలేదని మాట్లాడారని కేటీఆర్ గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన లేఖలను ఆ మరుసటి రోజే దత్తాత్రేయకు చూపించామని, మా పాలసీ ఐటీఐఆర్ కాదు.. దాన్ని ముందుకు తీసుకెళ్లమని నాటి కేంద్ర సమాచార శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ స్పష్టం చేశారన్నారు. బెంగళూరుకు, హైదరాబాద్‌కు మంజూరు చేశారు కానీ ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. వారు ఇవ్వకపోయినంతా మాత్రాన ఐటీ అభివృద్ధి ఆగలేదని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలతో తెలంగాణలో 17శాతం వృద్ధిని ఐటీ రంగంలో సాధించామని కేటీఆర్ తెలిపారు. ఉత్తర, దక్షిణ హైదరాబాద్‌లో కూడా ఐటీని ప్రోత్సహిస్తున్నామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరా బాద్ నలువైపులా ఐటీ కంపెనీ లను విస్తరిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కరీనంగర్‌లో రాబోయే నెలలో ఐటీ టవర్‌ను ప్రారంభిం చబోతున్నామని, మహబూబ్‌నగర్ ఐటీ టవర్‌కు టెండర్ పూర్తయింది. 50 ఎకరాల స్థల సేకరణ జరిగింది. ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కూడా బీపీవో సంస్థలు ప్రారంభం అయ్యాయని మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

### హైదరాబాద్‌లో చెత్త సేకరణ మెరుగ్గా ఉంది - మంత్రి కేటీఆర్

దేశంలోని ప్రముఖ నగరాలతో పోల్చుకుంటే చెత్త సేకరణలో, మురుగునీటి శుద్ధీకరణలో హైదరాబాద్ మెరుగ్గా ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. జీహెచ్ఎంసీలో మురుగునీటి శుద్ధి కేంద్రాల సామర్థ్యం పెంపుపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో మురుగునీటి శుద్ధీకరణ కేంద్రాల సామర్థ్యం పెంచుతున్నామని పేర్కొన్నారు. దేశంలోని మిగతా నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో చెత్త సేకరణ, మురుగునీటి శుద్ధీకరణ మెరుగ్గా ఉన్నామని, ఢిల్లీ, ముంబయి నగరాల కంటే మనం మెరుగ్గా ఉన్నామన్నారు. మరింత మెరుగ్గా పనిచేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో మురుగునీటి శుద్ధీకరణ కోసం 21 ప్లాంట్లు పని చేస్తున్నాయని తెలిపారు. 2021 వరకు వీటిని రెట్టింపు చేస్తామన్నారు. హైదరాబాద్ 54శాతం డ్రైనేజీ నీరు మూసీ నదిలో కలుస్తోందని, దీన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.




ప్రగతిభవన్‌లో శుక్రవారం సిఎం కెసిఆర్‌ను కలిసిన అమెరికాలో తెలుగు డెవలప్‌మెంట్ ఫోరమ్ ప్రతినిధి బృందం. చిత్రంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపి సంతోష్ కుమార్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా గురుకుల విద్య

- గురుకులాల అభివృద్ధికి 2,243 కోట్లు కేటాయించాం
- 2,39,749 మంది విద్యనభ్యసిస్తున్నారు
- అసెంబ్లీలో మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ) : తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్‌కు దీటుగా గురుకులాల్లో విద్యనందిస్తున్నామని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో మొత్తం 602గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 602 గురుకుల పాఠశాలల్లో 2,39,749 మంది విద్యార్థులు చదువుతున్నారని మంత్రి తెలిపారు. 11,785 మంది సిబ్బందిని నియమించామని స్పష్టం చేశారు. గురుకులాలకు రూ. 2,243 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా గురుకుల పాఠశాలల వ్యవస్థను నెలకొల్పడమే కాకుండా.. ప్రయివేటు విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకే కాకుండా, బీసీ, మైనార్టీ విద్యార్థులకు కూడా ప్రవేశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గొప్పగా నిర్వహిస్తున్న గురుకులాలకు మంచి డిమాండ్ ఉందని, ప్రవేశాల కోసం తీవ్రమైన పోటీ నెలకొని ఉందని అన్నారు. ఐదో తరగతిలో ప్రవేశాల కోసం లక్షా 35వేల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. ప్రవేశాల కోసం అర్హత పరీక్ష నిర్వహించామని, సీట్లు కేటాయిస్తున్నామన్నారు. పది ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం కూడా మెరుగ్గా ఉందన్నారు. విద్యార్థులకు ఏ రకమైన ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటూనే.. సన్నబియ్యంతో భోజనం పెడుతున్నామని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

# కాగ్ ధృవీకరించిన లెక్కలనే సభ ముందు పెట్టాం : సీఎం కేసీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 14: బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఆరు నెలల కోసం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్రానిదే. ప్రభుత్వం చెబుతున్న అంశాలు వాస్తవికానికి దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. విక్రమార్క వ్యాఖ్యలపై సీఎం కేసీఆర్ స్పందించారు. భట్టి విక్రమార్క సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. మాట్లాడే ధోరణిలో తప్పుగా మాట్లాడడమే కాకుండా సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. బడ్జెట్ పాఠంలో వివరంగా చెప్పినాను. అందులో చూపించిన ప్రతి లెక్క కాగ్ చెప్పినవే. బడ్జెట్‌లో చూపించిన లెక్కలు వంద శాతం కరెక్ట్. రాష్ట్రం తెచ్చుకున్నప్పుడు మిగులు బడ్జెట్ ఉండే అనుడు పెద్ద జోక్. మాట్లాడుతున్నామని ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదు. విమర్శించొచ్చు కానీ లేనిది ఉన్నట్టు.. ఉన్నది లేనట్టు చెప్పడం సరికాదు. కాగ్ ధృవీకరించిన లెక్కలనే సభ ముందు ప్రవేశపెట్టినం.

సత్యదూరమైన మాటలు మాట్లాడి సభ్యులను, ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదు. దేశంలో మాంద్యం నెలకొని ఉంది. దేశంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదు. వాస్తవాలను ఉన్నది ఉన్నట్టు ప్రజలకు చెబుతాం. వాస్తవిక దృక్పథంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం. రాష్ట్రాన్ని దివాళా తీయించలేదు. దేశంలో మనం నంబర్‌వన్‌గా ఉన్నాం. ఆర్థిక నిపుణులను సంప్రదించిన తర్వాతే బడ్జెట్‌ను రూపొందించాం. మాంద్యం ప్రభావంతో బడ్జెట్‌లో కోత పెట్టామని మేమే చెప్పాం. ప్రతి లెక్కను రేపు సభ ముందు పెడుతాం. సభలో ఏది పడితే అది మాట్లాడడం సరికాదు అని సీఎం కేసీఆర్ సూచించారు.

# సన్నబియ్యానికయ్యే ఖర్చంతా రాష్ట్రానిదే

### - మండలిలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : మధ్యాహ్న భోజనానికి పెట్టే సన్నబియ్యానికయ్యే ఖర్చంతా రాష్ట్రానిదేనని శాసన మండలిలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సబిత సమాధానం ఇచ్చారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మధ్యాహ్న భోజనం అమలవుతోందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనానికి రూ. 326 కోటర్లు ఖర్చు అవుతోందని ఆమె తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలు కోసం కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం ఖర్చును భరిస్తున్నాయని చెప్పారు. ఈ పథకంలో సన్న బియ్యానికి అదనపు ఖర్చు రాష్ట్రానిదే అని స్పష్టం చేశారు. 2015 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతో అన్నం పెడుతున్నామని గుర్తు చేశారు. 54,232 మంది వంటి సహాయకులు పని చేస్తున్నారు. 1నుంచి 5వ తరగతి వరకు ఒక్కరికి 100గ్రాముల బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థికి 150 గ్రాముల బియ్యం సరఫరా చేస్తున్నామని మంత్రి చెప్పారు.

# కాళేశ్వరం అద్భుతమైన ప్రాజెక్టు

- దేశం గర్వించదగ్గ ప్రాజెక్టును కేసీఆర్ పట్టుదలతో పూర్తిచేశారు
- రాష్ట్రంలో ఒక్కప్రాజెక్టుకు కేంద్రం జాతీయహోదా ఇవ్వలేదు
- కేంద్రం విధానాలతో అన్నిరంగాలు కుదేలవుతున్నాయి
- దేశవ్యాప్తంగా ఆర్థికమాద్యం ప్రభావం
- శాసనసభలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, సెప్టెంబ ర్14(ఆర్ఎన్ఎ) : కాళేశ్వరం ప్రాజెక్టు ఓ అద్భుతమని, దేశం గర్వించదగ్గర ప్రాజెక్టును టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టుదలతో పూర్తిచేసిందని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. శనివారం అసెంబ్లీలో ఆయన బడ్జెట్ ప్రసంగంపై మాట్లాడారు.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని రంగాలు కుదేలవుతున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రభావం కనిపిస్తోందన్నారు. జీఎస్టీ, నోట్ల రద్దు అన్నీ రంగాలపై ప్రభావం చూపిందని అన్నారు. కేంద్రం నిధులు, రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటాలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఓవైసీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికాభివృద్ధిలో దేశంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చిన కేంద్రం.. కాళేశ్వరం ప్రాజెక్టును మరిచిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రికార్డు టైంలో పూర్తి చేసిన సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామని అన్నారు. కాళేశ్వరం అద్భుతమైన ప్రాజెక్టు అని, దేశం గర్వించదగ్గ ప్రాజెక్టును టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు అందించిందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ, కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని నీతి ఆయోగ్ చెప్పినా కేంద్రం పైసా ఇవ్వలేదన్నారు. సీఎం కేసీఆర్ కృషితో రికార్డుటైంలో తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. ఆసరా పెన్షన్లు పెంచినందుకు సీఎం కేసీఆర్ కు ఓవైసీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ పూర్తి చేస్తున్నారని, ఆయుష్మాన్ భారత్ కంటే ఆరోగ్యశ్రీ పథకం వల్లే పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అంతకుముందు వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన పీవీ సింధుకు, చంద్రయాన్2 ప్రయోగం నిర్వహించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఓవైసీ శుభాకాంక్షలు తెలిపారు.

# జీహెచ్ఎంసీ విభజనపై ఎలాంటి ఆలోచనలేదు

### - అసెంబ్లీ లాబీలో తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : జీహెచ్ఎంసీ విభజనపై ఎలాంటి ఆలోచన, చర్చ లేదని, జీహెచ్ఎంసీ ఇప్పుడున్నట్లుగానే ఉంటుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో కాసేపు చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. షెడ్యూల్ ప్రకారమే జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు. గతంలో కంటే రెండు సీట్లు ఎక్కువే గెలుస్తామన్నారు. కంటోన్మెంట్ ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ హవా ఉంటుందన్నారు. జీహెచ్ఎంసీ విభజనపై ఎలాంటి ఆలోచన, చర్చ లేదన్నారు. జీహెచ్ఎంసీ ఇప్పుడున్నట్లుగానే ఉంటుందని తలసాని పేర్కొన్నారు.

## చరిత్రలో నేటినిజం

క॥ రాశీకృత నందన మహా
కాశీపతి యందు జేయు కరుణా మహిమా
ఆశాజీవిని గాచుత
నీశుడు 'కాటూరి వేంకటేశ్వరరావు'న !!

( సెప్టెంబర్ 15 కాటూరు వేంకటేశ్వరరావు జయంతి)

-రాధశ్రీ

సెల్: 9494481210



# మెట్రోలో తాగుబోతు వీరంగం

### ఘటనపై ప్రయాణికుల ఆగ్రహం

హైదరాబాద్,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): ఓ తాగుబోతు మెట్రో రైలెక్కి రచ్చ చేస్తూ.. తోటి ప్రయాణికులను ఇబ్బందుకు గురిచేశాడు. అరుపులు, కేకలు, డ్యాన్సులు, వింత చేష్టలు, అనుచిత ప్రవర్తనతో మహిళా ప్రయాణికులను బెంబేలెత్తించాడు. సికింద్రాబాద్ నుంచి తార్నాక వెళ్తున్న మెట్రోరైలులో ఈ బాగోతం జరిగింది. మద్యం మత్తులో ఉన్న ఆ వ్యక్తి సెల్‌ఫోన్‌లో ఫుల్ సౌండ్‌తో పాటలు పెట్టుకుని గట్టిగా అరుస్తూ డాన్స్ చేయడం మొదలు పెట్టాడు. ఆ నిర్వాకానికి మహిళలు విసిగిపోయారు, పసిపిల్లలైతే భయపడ్డారు. పాటలు, ఆటలు చాలక డోర్ దగ్గర నిలబడి వింత చేష్టలతో అందరిని హడలెత్తించాడు. ఈ తతంగాన్ని అంతా .. అందులోని ఓ ప్రయాణికుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. ఇప్పుడీ వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది. దీంతో తాగుబోతుని మెట్రో రైలులోకి అనుమతించడంతో సిబ్బందిపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల ఫిర్యాదు మేరకు సిబ్బంది మందుబాబును తార్నాక స్టేషన్‌లో దించేశారు. తాగుబోతు వీరంగాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు.

పక్కింట్లో ఉన్నాయన్ను కలిస్తే ..

# పార్టీ మారుతున్నట్టా?

### - ఓ ముస్లీం ఎమ్మెల్యేగా బీజేపీలో ఎలా చేరుతా

### - టీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్

హైదరాబాద్, సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ) : తన పక్కింట్లో ఉన్న వేరే పార్టీ ఆయన్ను కలిస్తే పార్టీ మారుతున్నట్లా అని బోధన్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ ప్రశ్నించారు. ఈనెల 17వ తేదీన తాను బీజేపీలో చేరబోతున్నట్లు వస్తున్న వార్తలపై శనివారం ఆయన అసెంబ్లీ లాబీలో విలేకరులతో చిట్‌చాట్‌లో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ తాను పార్టీ మారాలనుకుంటే చెప్పే వెళ్తానని స్పష్టం చేశారు. తాను ఎవరికీ భయపడేది లేదన్నారు. గోడ మీద పిల్లి లాగా ఉండబోనన్నారు. నేను గతంలో నిజామాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశానని, ఎంపీ అరవింద్ ఇల్లు మా ఇంటి పక్కనే ఉంటుందన్నారు. అలా ఆయన్ని కలిశానని తెలిపారు. అరవింద్‌ను కలిస్తే తప్పేంటని షకీల్ ప్రశ్నించారు. డి. శ్రీనివాస్ కూడా మా ఇంటికి వచ్చి వెళ్తుంటారని, నేను పార్టీ మారితే బావుండునని మా వాళ్లు కొందరు ఆనందపడ్డారని చెప్పుకొచ్చారు. అయితే తాను బీజేపీలో చేరబోతున్నట్లు వస్తున్న వార్తలను షకీల్ ఖండించారు. ఓ ముస్లిం ఎమ్మెల్యేగా ఏ విధంగా బీజేపీలో చేరుతానని అనుకుంటున్నారు అంటూ మీడియా ప్రతినిధులను ఎదురు ప్రశ్నించారు. ఇదే సమయంలో తనపై కేసులు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలను షకీల్ ఖండించారు. తన మీద ఒక్క కేసు ఉన్నట్లు నిరూపించినా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. గతంలో తనపై ఉన్న రెండు కేసుల్లోనూ నిర్దోషిగా నిరూపించుకున్నానని షకీల్ తెలిపారు.

# ఇపుడు ప్రజానాయకులు కావాలి..!!

నేటినిజం
ఆదివారం 15-9-2019

కోరికలే దు:ఖానికి మూలం అని బుద్ధభగవానుని మాట అందరికీ తెలుసు. ఏ కోరికలూ లేకుండా ఎలా బతకడం? అంటే నిజమే కదా? కొన్ని మంచి కోరికలు ఉండవచ్చు. అయితే అనుచితంగా ఉండాలి. మంచి కోరికలను గుర్రాలకు కళ్ళేలు వేసి ఆధీనంలో ఉంచుకోవాలి. లేకపోతే అదుపుతప్పి ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. ఒకదాని వెంట మరొకటి గొలుసు కట్టలాగా కోరికలు పుట్టుకొస్తాయి. రాజకీయాల్లో ఉండేవారికి పదవీకాంక్ష! వంశపారంపర్యంగా తమ కుటుంబమే ఆధిపత్యం వహించాలనే కోరిక కోసం ఎన్ని అన్యాయాలైనా చేయడానికి,ఎంతటి అక్రమాల్ని, అవినీతిని చేయడానికి కూడా వెనుకాడరు. అయితే వీళ్ళను సానుభూతితో చూస్తుంది లోకం. అవినీతి కళలో ఆరితేరి, ప్రజలను వంచించి, ధనార్జన చేసి, ఆ ద్రవ్యంతో అధికార పీఠం దక్కించుకోవాలనుకునేవారి కాంక్ష మాత్రం ఏమాత్రం క్షమార్హం కాదు. వాళ్ళెన్ని కష్టాలపాలైనా లోకం సానుభూతి చూపదు. ఛత్రపతి శివాజీ స్వరాజ్యస్థాపనే ఏకైక కాంక్ష. చివరికి పట్టాభిషిక్తుడై తన మనోరధాన్ని నెరవేర్చుకున్నాడు. ఆయనలో రోజురోజుకు వైరాగ్య భావన పెరిగిపోయింది. తుదకు రాజ్యాన్ని విడిచిపోయి తన గుర్వైన సమర్థ రామదాసు పాదాలవద్ద కూర్చున్నాడు. గురువు మౌనంగా లేచి బిక్షాటనకు బయలుదేరాడు. శివాజి వెంట నడిచాడు. సాయంత్రం దాకా ఊరంతా తిప్పి తిరిగి తన కుటీరానికి చేరాడు గురువు. శివాజీ వినయంతో తనకు ఉపదేశం చేయమని ప్రార్థించాడు.

నాకు రాజ్యంపై కోరికలేదు. వాంఛలపట్ల విరక్తి చెందివున్నాను. నాకు మార్గోపదేశం చేయండి నా రాజ్యం మొత్తం మీ పాదాల చెంత సమర్పిస్తున్నాను అన్నాడు శివాజీ. సమర్థరామదాసు అందుకు సమాధానం ఇస్తూ అయితే ఇపుడు నేనే రాజును. నీవు నా సేవకుడవు. ప్రభువు చెప్పినట్లే కదా సేవకుడు నడుచుకునేది కనుక నిన్ను ఆజ్ఞాపిస్తున్నాను. ఇకపై ఆ ప్రతినిధిగా ఈ భగవద్వజాన్ని పట్టుకుని ధర్మమార్గంలో రాజ్యాన్ని పాలించు. ఇదే నా కోరిక! అన్నాడు. దాంతో శివాజీ గురువు కోరికను తీర్చడానికి ధర్మధ్వజాన్ని చేతబూనాడు. అన్ని మతగ్రంథాలను, ప్రార్థనా మందిరాలను పవిత్రంగా చూసాడు. పేద ధనిక తారతమ్యాలు లేకుండా అందర్నీ గౌరవించాడు. ఏ కోరికలూ లేకుండా మరణించినవారు ధన్యులు. సంతృప్తితో కాలధర్మం చెందడం గొప్ప వరం. నా రాజ్యానికి పూర్తి స్వాతంత్ర్యం సాధించేదాకా నేను పళ్ళెంలో అన్నం తినను. మంచంపై నిద్రించను అంటూ ప్రమాణం చేసాడు. ఇరవై ఐదేళ్లపాటు అరణ్యాల్లో ఉంటూ, ఆకులు అలములు తింటూ స్వాతంత్ర్యాన్ని సంపాదించడానికి సమరం గావించాడు. తుదకు ఎన్నో కోటల్ని తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు. ఆయన శరీరంపై గాయంలేని చోటే లేదు. వాటితోనే వ్యాధిగ్రస్తుడయ్యాడు. శరీరమంతా నొప్పి పెడుతున్నా ఏమాత్రం బాధను తెలుపలేదు. వచ్చేటపుడు కలిగిన ఆవేదనలను గురించి గమనిస్తూ నేను బాధపడేది దేహం కోసం కాదు. దేశం కోసం అన్నాడు. కావున మనకు ఇపుడు కావాల్సింది ప్రజానాయకులు కానీ దేశనాయకులు కాదు..!

# యురేనియం తవ్వకాలకు అటవీ అనుమతుల్లేవ్

### అనవసరంగా ప్రచారాలు తగవన్న అధికారులు

హైదరాబాద్,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): ఓ వైపు యురేనియం తక్వకాలపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్న వేళ నల్లమలలో అసలు అనుమతులే లేవని అలవీశాఖ తెలిపింది. ఓ వైపు సర్కార్ పరంగా ఎలాంటి ప్రకటనా రాకపోవడం మరోవైపు కెసిఆర్ దృష్టికి సమస్యను తీసుకుని వెళతానని కెటిఆర్ ప్రకటించడం చూస్తుంటే ఏది నిజమో తెలియడం లేదు. దేశంలోనే రెండో అతిపెద్ద టైగర్ రిజర్వు అయిన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ అడవుల్లో యురేనియం తవ్వకాలకు ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు జారీ చేయలేదని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.శోభ తెలిపారు. యురేనియం తవ్వకాలకు అనుమతులు ఇచ్చినట్లుగా జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. యురేనియం తవ్వకాలపై తాము ఎలాంటి అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ అప్పుడే కొందరు అటవీశాఖపై దుష్ప్రచారం చేస్తుండడం తగదన్నారు. తవ్వకాలపై పూర్తి వాస్తవ విషయాలు తెలుసుకుని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే మంచిదని ఆమె సూచించారు. లేనిపోని ప్రచారం చేస్తూ అడవుల్లో నివసించే ప్రజలు, ప్రకృతి ప్రేమికులను ఆందోళనకు గురి చేయవద్దని ఆమె హితవుపలికారు. ఇందులో యురేనియం కార్పొరేషన్‌కు అసలు సంబంధమే లేదన్నారు. అమ్రాబాద్ అడవుల్లో యురేనియం సర్వే, తవ్వకాలకు అనుమతించాలని అటమిక్ మినరల్స్ డైరెక్టరేట్ (ఎఎండి) నుంచి కొన్నాళ్ళ కింద తమకు దరఖాస్తు అందిన మాట వాస్తమని ఆమె అంగీకరించారు. అయితే ఆ దరఖాస్తులో నిబంధనల ప్రకారం ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. తవ్వకాలను ఎక్కడ ఎలా చేపడతారన్నది స్పష్టత లేదన్నారు. అనేకానేక అంశాలపై ఎఎండి అధికారులు స్పష్టత ఇచ్చిన తరువాత జిల్లా ఫారెస్టు అధికారినుంచి తాము నివేదికను తెప్పించు కుంటామన్నారు. యురేనియం తవ్వకాల వల్ల అటవి ప్రాంతానికి ఏ మేరకు ముప్పు వాటిల్లనుందన్నది చూస్తామన్నారు. వన్యప్రాణుల రక్షణ? అటవుల్లో జీవించే చెంచులు, గిరిజనులపై ఎలాంటి ప్రభావం చూపనుంది? తాగునీటికి సంబంధించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ఒక నిర్ణయం తీసుకుంటామని ఆమె తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారుల నుంచి తెప్పించుకున్న నివేదికను రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ బోర్డులో చర్చించాల్సి ఉంటుదన్నారు.

# పురపాలికల్లో విజృంభిస్తున్న దోమలు

### ఫలితాలు ఇవ్వని నివారణ చర్యలు
### పిచికారి, ఫాగింగ్‌తో కనిపించని ప్రయోజనం
### రోజురోజుకూ దోమలు ఉధృతితో పెరుగుతున్న జ్వరాలు

హైదరాబాద్,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): పట్టణాల్లో పరాశిశుద్ధయం పెద్ద సమస్యగా మారింది. విచ్చలవిడిగా అపరిశుభ్ర పరిస్థితులు కారణంగా దోమలు విజృంభిస్తున్నాయి. ఫాగింగ్ యంత్రాల ద్వారా పొగవెదజల్లు తున్నా దోమల విజృంభణ ఆగడం లేదు. నగరాల్లో పారిశుద్యం నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం లేకపోవడంతో వీధులన్నీ చెత్త కుండీల్లాగా తయారయ్యాయి. దీంతో దోమలు విజృంభించి నగరాల్లో ప్రాణాంతక డెంగీ, మలేరియా కేసులు నమోదవుతున్నాయి. దోమల నివారణ వ్యకత్గతంగా కూడా ప్రజలు ఎవరికి వారు చేపడుతున్నా వాటి ఉత్పత్తి తగ్గడం లేదు. దోమల నివారణకు పురపాలక సిబ్బంది రసాయనాలతో పిచికారి చేస్తున్నారు. ఫాగింగ్ చేస్తున్నారు. అయినా వాటి ప్రభావానికి దోమలు మాత్రం పెద్దగా చావడం లేదని జ్వరాల కేసులను చూస్తుంటే అర్థం అవుతోంది. దోమల నిర్మూలన మందులకు జిహెచ్ఎంసి ఒక్కటే ఏటా రూ.5 కోట్ల నుంచి 7 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నా ఫలితం లేకపోతోంది.

నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలతో ఫలితం లేకపోగా.. రోజురోజుకూ దోమ కారక వ్యాధుల తీవ్రత పెరుగుతోంది. ప్రస్తుత మందుల వల్ల దోమల నివారణ సాధ్యపడడం లేదన్నది నిజం. ప్రస్తుతం దోమల ఉత్పత్తి, ఉధృతి తగ్గించేందుకు రకరకాల రసాయనాలు వాడుతున్నారు. దోమలు చనిపోయేలా ఫాగింగ్ నిర్వహిస్తున్నారు.

అయినా.. ఆశించిన ఫలితం లేదు. దోమలు తగ్గకపోగా క్రమేణా వృద్ధి చెందుతున్నాయి. వర్షాకాలంతోపాటు వేసవిలోనూ దోమలు దాడి చేస్తున్నాయి.

దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. గత వారం రోజుల్లోనే గ్రేటర్‌లో 200 మందికి డెంగీ సోకినట్టు నిర్దారణ కాగా... 181 అనుమానిత కేసులు నమోదయ్యాయి. దోమల ఉధృతి పెరగడం వల్లే ఈ వ్యాధుల వ్యాప్తి, నిర్ణీత స్థాయిలో రసాయనాలు కలపకపోవడం వల్లే యాంటీ లార్వా ఆపరేషన్ ఫలించడం లేదని అధికారులూ అంగీకరిస్తున్నారు. దీంతో వాడుతోన్న రసాయనాలు దోమలపై పని చేస్తున్నాయా..? లేదా..? అన్నది అనుమానాలకు తావిస్తోంది. తాము వాడుతున్న రసాయనాలు సక్రమంగా పని చేయడం లేదన్న విషయం జీహెచ్ఎంసీ అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. రసాయనాలు సక్రమంగా పని చేయడం లేదని తేలితే తదుపరి ఏం చర్యలు తీసుకోవాలన్న దాని పై నిపుణుల సలహాలు తీసుకోవాలని భావిస్తున్నారు.

# ప్రభుత్వ వైద్యానికి గ్యారెంటీ పెరగాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 14:లెక్కలు తప్పుతున్నాయి. మంత్రుల లెక్కలు తప్పా లేక, మంచాన పడ్డవారి లెక్క తప్పా? లేక దోమల తప్పా అన్నది తెలియడం లేదు. మొత్తానికి తెలుగురాష్ట్రాల్లో జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. సర్కార్ దవాఖానాలు తెల్ల మొహం వేస్తున్నాయి. ప్రైవేట్ దవాఖానాలు పీల్చి పిప్పి చేస్తున్నాయి. ఒక్క దోమ కారణంగా లక్షల రూపాయలు గుల్ల అవుతున్నాయి. అయినా ప్రభుత్వాలు మాత్రం దీనిని పెద్ద సీరియస్‌గా తీసుకోవడం లేదు. జ్వరాలన్నీ డెంగీలు కాదని తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ సెలవిచ్చారు. జ్వరాలపై అనవసర గాభరా వద్దన్నారు. కానీ ఆస్పత్రుల్లో చేరిన వారిని గాభరా పడొద్దని ఎలా అనగలమో ఆలోచించాలి. క్షేత్రస్థాయిలో బాధితుల సంఖ్య ప్రభుత్వ గణాంకా ల కంటే అధికంగా ఉంటుంది. ఇప్పటికీ రోజుకు సగటున 25 మలేరియా, 50 డెంగీ కేసులు నమోదవుతు న్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి సీజనల్ వ్యాధులు రాకుండా ముందుగానే తగిన నివారణ చర్యలు తీసుకుంటే పరిస్థితి మరోవిధంగా ఉండేది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పంచాయితీలు, పట్టణ, నగర పాలక సంస్థల ప్రధాన విధుల్లో ముఖ్యమైనది ప్రజారోగ్య సంరక్షణెళి. కానీ ఇప్పుడు జరుగు తున్నదేమిటి? వ్యాధులు రాకుండా సకాలంలో టీకాలు వేయడం, మందు బిళ్లలు పంపిణీ చేయడం వంటి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన పిహెచ్‌సిలు ఆ పని చేయకపోగా కనీసం వ్యాధి వచ్చిన తర్వాత వెళితే చేతులెత్తేస్తున్నాయి. ఇక పంచాయితీలు,పురపాలికలు దోమల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలు ప్రచారానికి పరిమితమౌతున్నాయే తప్ప పురోగతి సాధించిందేమీ లేదు. దోమల నివారణకు పారిశుద్యం ప్రధాన కారణంగా చూడాలి. పల్లెలు మొదలు పట్టణాల వరకు అపరిశుభ్ర వాతావరణంలో తల్లడిల్లు తున్నాయి. అయినా ప్రజలు కూడా ఇదేదో ప్రభుత్వ బాధ్యత అన్న విధంగా చెత్తాచెదారాన్ని వీదుల్లోకి ఊడచేస్తున్నారు. రోజువారీ గణాంకాల ప్రకారం ఎపిలో వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉంటున్న ప్రాంతాల్లో గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం నగరాలు అగ్రభాగన ఉండటం విశేషం. తెలంగాణలో పల్లెలు పట్టణాలు అన్న తేడా లేకుండా అంతటా జ్వరపీడితులు దర్శనమిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు కూడా బాధితులతో కిటకిటలాడుతున్నాయి. మొత్తం మీద జ్వర బాధితులతో రాష్ట్రాలు మంచాన పడ్డాయి. సకాలంలో చికిత్స అందే పరిస్థితులు లేక చిన్నచిన్న జబ్బులే ప్రాణాలు తోడేసే దుస్థితి నెలకొంది. ఒకట్రెండు రోజుల్లో నయమయ్యే వ్యాధులు కూడా వారాల తరబడి వేధిస్తున్నాయి. జ్వరపీడి తుల్లో మలేరియా,డెంగీ, చికెన్ గున్యా కేసులు నమోదైనట్లు సమాచారం. ప్రాథమిక రక్త పరీక్షలకు నోచక రాజధాని ప్రాంత ప్రభుత్వాసుపత్రుల అఘోరిస్తున్నాయి. ఇక మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. మలేరియా, డెంగీ జ్వరాలు సీజనల్‌గా వచ్చే సాధారణ వ్యాధులే మినహా ప్రాణాలు తీసే జబ్బులు కాదు. కానీ సకాలంలో చికిత్స చేయించుకునే పరిస్థితులు లేకపోవడంతో సామాన్యుల పాలిట తలకుమించిన భారమౌతున్నాయి. అసలు జబ్బు కంటే దాని చికిత్స కోసమయ్యే వైద్య ఖర్చులే పేదలకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. ఆస్పత్రులకు వెళ్లిన వారికి రక్తపరీక్షలు, ప్లేట్‌లెట్స్ తక్కువ పేరుతో పీడనకు గురవుతున్నారు. చికిత్స చేసయకుంటే ఏమవుఉతందో అన్న ఆందోళనలో ఖర్చుకు వెనకాడడం లేదు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతాల్లో అన్నదాతల ఆత్మహత్యలకు వైద్య ఖర్చులు కూడా కారణమని అనేక నివేదికల్లో వెల్లడైంది. ప్రజారోగ్యం బాధ్యత నుంచి క్రమంగా తప్పుకుంటున్న ప్రభుత్వాలు ఆరోగ్య శ్రీ వంటి పథకాల పేరుతో కార్పొరేట్ వైద్య సంస్థలకు కాసులు కురిపిస్తున్నారు. ఈ డబ్బుతో ప్రభుత్వ ఆస్తప్రులను అభివృద్ది చేయాల్సి ఉన్నా ఆ వైపు చూడడం లేదు. ప్రభుత్వ వైద్యాన్ని విస్తరించడం లేదా బలోపేతం చేసేందుకు నిధులు వెచ్చించడం లేదు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పేరుతో మరింతగా విస్తరింపజేసేందుకు యత్నిస్తోంది. దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దినదినం నీరుగారు తున్నాయి. కనీసం పారాసిటమల్ టాబ్లెట్ కూడా దొరకని దుర్భర పరిస్థితికి చేరుకుంటున్నాయి. సూపర్ స్పెషాలిటి ప్రభుత్వాసుపత్రుల్లో అత్యాధునిక పరీక్షలకు నోచడం లేదు. అన్నింటా ప్రయివేటు సంస్థలకు భాగస్వామ్యం కల్పించి ప్రజారోగ్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. పాలకులు ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన జ్వరాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలి.

అంటువ్యాధులు ప్రబలే సీజన్‌కు ముందుగానే యాక్షన్ ప్లాన్ రూపొందించి వ్యాధులు విజృంభించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటుందని గుర్తించి ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలి. జ్వరాలకు తక్షణ చికిత్సలు అందించాలి. ఎక్కడిక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల జేబులు గుల్లకాకుండా ఆదుకోవాలి. ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో వైద్యారోగ్య రంగానికి కేటాయించే నిధులన్నీ ఆరోగ్య శ్రీ బిల్లులకే సరిపోయిన పరిస్థితులు చూస్తున్నాం. అందులో కొంతయినా ప్రభుత్వ ఆస్పత్రులకు కేటాయించాలి. ప్రజల ప్రాథమిక హక్కులైన విద్య, వైద్యం వంటి రంగాల్లో ప్రయివేటు జోక్యాన్ని తగ్గించి ప్రభుత్వ పాత్రను పెంచాలి.అలాగే క్షేత్రస్థాయిలో పిహెచ్‌సిలను బలోపేతం చేస్తూ పోవాలి. అప్పుడే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడుతుంది.

# సేవ్ నల్లమలకు పెరుగుతున్న మద్దతు

### యురేనియం తవ్వకాలపై సర్వత్రా నిరసనలు
### కెటిఆర్ ప్రకటనతో సానుకూలత రాగలదన్న ఆశ

హైదరాబాద్,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా చేపట్టిన 'సేవ్ నల్లమల' ఉద్యమానికి భారీ స్పందన లభిస్తోంది. సెలబ్రిటీలు ఇప్పుడు దీనిపై త్వరగా స్పందిస్తున్నారు. ఉద్యమంగా ఇది ముందంకు సాగేలా ఉంది. దీనిపై కెసిఆర్‌తో ప్రత్యేకంగా ప్రస్తావిస్తానని మంత్రి కెటిఆర్ ప్రకటించడంతో దీనికి ఓ ముగింపు రాగలదని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విహెచ్ అధ్యక్షతన ఓ కమిటీ కూడా వేసింది.

యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రముఖులు ప్రచారం నిర్వహిస్తుండటంతో.. 'సేవ్ నల్లమల' అనే హ్యాష్ ట్యాగ్ ట్విటర్‌లో ట్రెండింగ్‌గా మారింది. ఒక్కరోజే 45 వేల ట్వీట్లతో దేశంలోనే రెండోస్థానంలో నిలిచింది. సినీనటులు పవన్‌కల్యాణ్, విజయ్ దేవరకొండ, సమంత తదితరులు చేసిన పోస్టింగ్‌లను నెటిజన్లు ఎక్కువగా రీట్వీట్ చేస్తున్నారు. 'స్టాప్ యురేనియం మైనింగ్' అనే మరో హ్యాష్‌ట్యాగ్ 15 వేల ట్వీట్లతో పదో స్థానంలో ఉంది. ప్రకృతి సంపదకు నిలయమైన నల్లమల అడవులను కాపాడుకుందామంటూ పలువురు సెలబ్రిటీలు ట్వీట్‌లు చేస్తున్నారు. ప్రముఖ పిటిషన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సంతకాలు సేకరిస్తున్నారు. పిటిషన్ లింక్‌ను వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, ట్విటర్‌లో విస్తృతంగా షేర్ చేస్తున్నారు. తెలంగాణ డీవైఎఫ్ఐ శాఖ ప్రారంభించిన ఆన్‌లైన్ సంతకాల సేకరణలో.. ఒక్కరోజులోనే 30 వేల మంది డిజిటల్ సంతకాలు చేశారు.

ఈ పిటిషన్ లింక్‌ను రాష్ట్రపతి, ప్రధాన మంత్రి అధికారిక ట్విటర్ ఖాతాలకు ట్యాగ్ చేస్తున్నారు. సినీనటుడు అడివి శేష్, నటి సమంత.. దీనిని ట్విటర్‌లో షేర్ చేశారు. 'నల్లమలలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా మేం సంతకాలు చేశాం..మీరూ చేయండి' అని పోస్ట్ చేశారు. కాగా, 'అమెజాన్ అడవులు కాలిపోతుంటే స్పందించిన వాళ్లం... మన నల్లమల ధ్వంసమవుతుంటే మాత్రం నిశ్శబ్దంగా ఉన్నాం. స్పందించాల్సిన సమయం ఆసన్నమైందదని నటుడు మంచు మనోజ్ ట్వీట్ చేశారు. యురేనియం తవ్వకాలపై ప్రతి పౌరుడూ స్పందించాలని మరో నటుడు రావ్ు పిలుపునిచ్చారు. కాగా వరుణ్‌తేజ్, సాయితేజ్, అనసూయ.. సేవ్ నల్లమల ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. మరోవైపు నల్లమలను కాపాడేందుకు హీరోలు జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్, దర్శకుడు పూరి జగన్నాథ్ ముందుకు రావాలని మరో దర్శకుడు వి.వి.వినాయక్ కోరారు.

కాగా నటులు పవన్‌కల్యాణ్, విజయ్ దేవరకొండ, రాహుల్ రామకృష్ణ, దర్శకులు శేఖర్ కమ్ముల, సురేందర్‌రెడ్డి, నాగ్ అశ్విన్ తదితరులు ఇప్పటికే 'సేవ్ నల్లమల' ఉద్యమానికి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. సీఎం కేసీఆర్ మనుమడు, మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు.. యురేనియం వ్యతిరేక ఉద్యమానికి మద్దతు పలికాడు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రాం ఖాతాలో 'సేవ్ నల్లమల.. యురేనియం తవ్వకాలను వ్యతిరేకిద్దాం' అనే చిత్రాలను పోస్ట్ చేశాడు. వాటిని షేర్ చేయాలని నెటిజన్లను కోరాడు. యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రముఖులు ప్రచారం నిర్వహిస్తు ఒడటం తో.. 'సేవ్ నల్లమల' అనే హ్యాష్ ట్యాగ్ ట్విటర్‌లో ట్రెండింగ్‌గా మారింది. నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలపై వెల్లువెత్తుతున్న ఆందోళనలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌తో వ్యక్తిగతంగా చర్చిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కేటీఆర్‌ను టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎంపీ రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

# అడవుల నరికవేతను సహించం: సుప్రీం

న్యూఢిల్లీ,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): అభివృద్ధి ప్రాజెక్టుల పేరిట అడవులను నరికేస్తామంటే సమ్మతించబోమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

అడవులను ధ్వంసం చేయవద్దని గోవా ప్రభుత్వాన్ని కోరింది. కోర్టులు ఇస్తున్న ఉత్తర్వులను అడ్డంపెట్టుకుని రాజకీయ నాయకులు నీతినియమాలను వదిలేసి తమ నిర్ణయాలను అమలు చేస్తున్నారు. మేం మీ వెన్నంటి ఉన్నాం. జాతీయ సగటు కంటే ఎక్కువగా అటవీ విస్తీర్ణం ఉంది కదా అని.. ఆ భాగాన్ని ధ్వంసం చేయకండని ఆ హితవు హితవు పలికింది. గోవాలో 62 శాతంఅటవీ ప్రాంతమేనని, కొన్ని ప్రాజెక్టులు చేపట్టడానికి ఇది ఆటంకంగా మారిందంటూ, గతంలో సుప్రీం ఇచ్చిన ఓ తీర్పును సవరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణలో బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది.

# ఇంటింటికీ మంచినీటి సరఫరా

### సకాలంలో భగీరథ పనులు పూర్తి
### గ్రామప్రణాళికలో నిర్లక్ష్యం తగదు

ఆదిలాబాద్,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): మిషన్ భగీరథ ద్వారా బోథ్ మేజర్ గ్రామ పంచాయతీలో ఇంటింటికీ నల్లా నీరు అందించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్.కిషన్ సూచించారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ ఇస్తున్న నల్లా కనెక్షన్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కడా లీకేజీలు ఉండకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పైపులైను కోసం తవ్విన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలన్నారు. బీడీ కార్మికు లు, మాంసం విక్రయదారులు చెత్తను, వ్యర్థపదార్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తే జరిమానాలు తప్పవన్నారు. గ్రామ పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. గ్రామాల్లో 30 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని అన్నారు. ఆయా గ్రామాల్లో కాలినడకన మురుగు కాలువలు, రోడ్డు వెంబడి పేరుకుపోయిన పిచ్చిమొక్కలను పరిశీలించారు.ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయడం లేదనీ, పనితీరును మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారిని హెచ్చరించారు. గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు పిచ్చిమొక్కల తొలగింపు, పాడుబడిన బావుల పూడ్చివేత, మొక్కలు నాటడం వంటి పనులను చేపట్టాలనే ప్రణాళిక కింద పంచాయతీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేశారని చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, నిర్లక్ష్యం వహించే సర్పంచులకు సైతం నోటీసులు జారీ చేస్తామన్నారు.

# గ్రామప్రణాళిక మేరకు పనులు చేపట్టాలి

### అధికారులకు ఆదేశాలిచ్చిన కలెక్టర్

జగిత్యాల,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): గ్రామప్రణాళిక మేరకు పనులు జరుగుతన్న తీరును జగిత్యాల కలెక్టర్ శరత్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఎక్కడా అలసత్వం పనికిరాదని స్పష్టం చేశారు. అవసరమైన పంచాయతీలకు పారిశుధ్య నిర్వహణ కోసం ట్రాక్టర్లు, ట్యాంకర్లు కొనుగోలు చేసుకోవాలని సూచించారు.

ప్లలెల ప్రగతి వికాసానికి ముఖ్యమంత్రి కేసీఆర్ 30రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, పచ్చదనంపై ప్లలెల్లో పనులు కొనసాగుతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఆయా కాలనీల్లోని చెత్తాచెదారాన్ని శుభ్రపరిచి దోమల నివారణకు పాటుపడాలని సూచించాచారు. ఇకపోతే పారిశుధ్య సిబ్బంది మురికి కాలువలను శుభ్రం చేసి, గ్రామంలో రహదారులకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను కట్టర్ మిషన్‌తో తొలగించారు. ట్రాక్టర్ సాయంతో రోడ్డును చదును చేశారు. కార్యాచరణలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య పనులను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు వేగవంతం చేశారు. గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించారు. మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో దోమల నివారణకు కలెక్టర్ ప్రత్యేక చర్యలను చేపట్టారు. జిల్లాలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి తీవ్రతలు పెరుగకముందే ప్రభుత్వ దవాఖానల్లో వైద్యచికిత్సలు చేయించుకోవాలన్నారు. అలాగే, మన ఇంటి చుట్టు కాలనీల్లో నీటి నిల్వలు, చెత్తచేదారం లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామలతో పాటు మున్సిపాలిటీల్లో ఫాగింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## గ్రామాలను అభివృద్ధి బాట పట్టించాలి

కరీంనగర్,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపాలని గంగాధర ఏడీఆర్డీఓ బొజ్జ వెంకటేశ్వర్లు అధికారులు, గ్రామస్తులకు పిలుపునిచ్చారు. 30 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. రానున్న రోజుల్లో చేపట్టబో యే పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయవద్దని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, ఇంటిముందు చెత్త వేయకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. ఉల్లంఘిస్తే రూ.500లు జరిమాన విధించాలని సూచించారు. ఇంటింటా విరివిగా మొక్కలు పెంచాలన్నారు. అలాగే గ్రామాల్లో డంపింగ్‌యార్డులు, వైకుంఠదామాలకు స్థలసేకరణ చేపట్టాలని సూచించారు.

[illegible]

### అమెరికా సాయంతోనే

# జీహాదీలకు శిక్షణ ఇచ్చాం

**- 1980లో ముజాహిదీన్లకు శిక్షణిచ్చేందుకు సీఐఏ నిధులు సమకూర్చింది**

**- ఇదే పాక్‌చేసిన పెద్ద తప్పిందం**

**- తమ దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి కారణమైంది**

**- నాటి పాక్ పాలకులు యువత భవిష్యత్తును నాశనం చేశారు**

**- సంచలన వ్యాఖ్యలు చేసిన పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్**

ఇస్లామాబాద్, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : ఉగ్రవాదులకు పాకిస్థాన్ శిక్షణనిచ్చిందనే విషయాన్ని పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బహిరంగంగానే అంగీకరించారు. అమెరికా ఇచ్చిన నిధులతోనే వారికి శిక్షణ ఇచ్చామంటూ శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. అఫ్గన్ విషయంలో అమెరికా తమని తప్పుబడుతూ ఆరోపణలు గుప్పించడంతో విదేశీ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. 1980వ దశకంలో నాటి సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా ముజాహిదీన్లకు శిక్షణనివ్వడానికి అమెరికాకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ) నిధులు సమకూర్చిందని బాంబు పేల్చారు. ఇది తమ దేశం చేసిన పెద్ద తప్పిదమని అభివర్ణించిన ఇమ్రాన్ అన్నారు. దశాబ్దం అనంతరం అఫ్గన్‌కు అమెరికా తన సేనలను తరలించిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వ్యాఖ్యానించారు. తాము శిక్షణ ఇచ్చిన ముజాహిదీన్లపై ఉగ్రవాద ముద్ర వేస్తున్నారని, అప్పట్లో తాము తటస్థంగా ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదికాదని అన్నారు. అఫ్గన్ యుద్ధంలో అమెరికాకు తాముచేసిన సాయమే ఇప్పుడు తమ దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి కారణమైందని ఇమ్రాన్ ఆరోపించారు. ముజాహిదీన్ల పోరాటం కారణంగా తాము 70వేల మందిని కోల్పోయామని, 10వేల కోట్ల డాలర్లు నష్టపోయామని వ్యాఖ్యానించారు. అఫ్గన్‌లో తమ వైఫల్యాలను అన్ని విధాలుగా నష్టపోయిన తమనే అమెరికా దోషిగా చూస్తోందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు అన్యాయమని జరిగిందని వాపోయారు. రష్యాకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చి నాటి పాక్ పాలకులు యువత భవిష్యత్తుని నాశనం చేశారని దుయ్యబట్టారు. 70ఏళ్ల స్వాతంత్ర్యంలో తాము సాధించింది ఏమీ లేదని, కేవలం ఉగ్రమూకల స్థావరంగా తమ దేశంపై ముద్రపడిందని వ్యాఖ్యానించారు. దేశంలోని జిహాదీ మూకలు తమకు వ్యతిరేకంగా మారాయని, ఈ విషయంలో పాక్ తటస్థంగా ఉండాలని తాను బలంంగా భావించినట్టు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లపై ఆన్‌లైన్‌లో రైతుల వివరాలు

**48 గంటల్లో మద్దతు ధరలుచెల్లించేలా చర్యలు**

**గ్రామాల్లో కొనుగోళ్లపై ముందస్తు ప్రచారం**

ఖమ్మం,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. కేంద్రానికి తీసుకొచ్చిన రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయగానే ఆ రైతు వివరాలతో పాటు మిల్లుకు రవాణా చేసే కాంట్రాక్టర్, వాహనం వివరాలను కొనుగోల కేంద్రం ఇన్‌చార్జి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. క్షణాల్లో ఆ వివరాలన్నీ జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. దీంతో ఆ రైతులకు బ్యాంకు ఖాతాల్లో 48 గంటల్లో చెల్లింపులు చేసే అవకాశం ఉంటుందని అధికారులు అన్నారు. అలాగే ఈ యేడు ప్రభుత్వం మద్దతు ధరను పెంచిందని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. లక్ష 70వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలన్న లక్ష్యంతో అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు పౌరసరఫరాల సంస్థ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. జిల్లాలో వైరా, నత్తుపల్లి, ముత్తగూడెం, మధిర మార్కెట్ గోదాముల్లో ధాన్యాన్ని నిల్వ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. 38.71 లక్షల గన్నీ సంచులు అవసరం కాగా 3.79లక్షల సంచులు సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతులకు అవగాహన కల్పించడంకోసం కరపత్రాలు, గోడపోస్టర్ల ద్వారా జిల్లాఅంతటా ప్రచారం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఖరీఫ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లా పౌరసరఫరాల సంస్థ సన్నాహాలు చేస్తోంది. నవంబర్ 1నుంచి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అధికారి వెల్లడించారు ఐకేపీ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా చేపడతామన్నారు. ఈ క్రమంలోనే జిల్లాలో 90కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఐకేపీ 15కొనుగోలు కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయపరపతి సంఘాలు ద్వారా 75 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అంతే కాకుండా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా టోకెన్ల పద్ధతిన రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ధాన్యం పండించిన రైతు తాను విక్రయించుకో దలిస్తే ముందస్తుగా కొనుగోలు కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడ శాంపిల్‌గా ధాన్యాన్ని అందచేస్తే వాటిని పరిశీలిస్తారు. తేమశాతం పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేవా అనే విషయాన్ని రైతులకు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం ఉంటే ఆ రైతు ధాన్యాన్ని ఏరోజు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలో వివరిస్తారు. సిబ్బంది నిర్దేశిరచిన విధంగా ధాన్యాన్ని ఆ కొనుగోలు కేంద్రానికి వెళ్లాలి. ఈ పక్రియతో రైతు తన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్ద విక్రయించడానికి వేచిఉండాల్సిన అవసరం ఉండదు. ఒక్కరోజులోనే తన ధాన్యాన్ని విక్రయించుకునే వీలుంటుంది. ప్రతి రైతు ఆధార్‌కార్డు, పాస్ పుస్తకం జీరాక్స్ ప్రతిని, బ్యాంకు ఖాతా నెంబర్‌ను, ఆరైతు సెల్ నెంబర్‌ను తెలియచేయాల్సి ఉంటుంది. దీని ద్వారా రైతులకు చెల్లింపులు సెల్‌ద్వారా సంక్షిప్త రూపంలో ఎప్పటి కప్పుడు తెలుపనున్నారు. నవంబర్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనుంది. దీనికోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి ప్రభుత్వం రైతుల ధాన్యానికి మద్దతు ధరను పెంచింది. ఏ గ్రేడ్ రకానికి రూ.1,935, సాధారణ రకానికి రూ.1,915గా నిర్ణయించారు. 17శాతం తేమ మించకుండా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు కోరారు.

# ఢిల్లీలో మరోసారి బేసి - సరి విధానం

**- నవంబర్ 4నుంచి 15వరకు అమల్లోకి**

**- ప్రకటించిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్**

**- మోదీ కొత్త చట్టంపై కేజ్రీవాల్ ప్రశంసలు..!**

న్యూఢిల్లీ, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : కాలుష్య నియంత్రణలో భాగంగా తీసుకొచ్చిన బేసి - సరి విధానాన్ని మరోసారి అమలు చేసేందుకు కేజ్రీవాల్ సర్కార్ రెడీ అవుతోంది. వచ్చే నవంబర్ 4 నుంచి 15 వరకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్టు కేజ్రీవాల్ ప్రకటించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. దీని ప్రకారం లైసెన్స్ ప్లేట్‌పై చివరి అంకె బేసి ఉన్న వాహనాలు ఒక రోజు.. సరి అంకె ఉన్న వాహనాలు మరో రోజు రోడ్లపైకి రావలసి ఉంటుందని తెలిపారు. ఈ విధానంలో ద్విచక్రవాహనాలకు మినహాయింపు ఉందని అన్నారు. తొలిసారి 2016లో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాని, అయితే ఈ విధానంపై వలు విజ్ఞప్తుల అనంతరం కొన్ని వాహనాలకు మినహాయింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరోవైపు కేజ్రీవాల్ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త మోటారు వాహనాల చట్టంపై ప్రశంసలు కురిపించారు. ఈ చట్టంతో నగరంలో ట్రాఫిక్ పరిస్థితి చాలా వరకు మారిపోయిందన్నారు. కొత్త మోటారు వాహనాల చట్టం అమల్లోకి వచ్చిన నాటి నుంచి నగరంలో ట్రాఫిక్ పరిస్థితి చాలా వరకు మెరుగుపడిందని సంతోషం వ్యక్తంచేశారు. ఒకవేళ ఈ చట్టంలో ఏదైనా నిబంధన కారణంగా ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంటే.. జరిమానా తగ్గించే అధికారం మా చేతుల్లోనే ఉంది కాబట్టి మేము తప్పకుండా ఆ పని చేస్తామని పేర్కొన్నారు. జరిమానాలు తగ్గిస్తామంటూ ఇప్పటికే వలు రాష్ట్రాలు ప్రకటించిన నేపథ్యంలోనే కేజ్రీవాల్ ఈ మేరకు ప్రకటించడం గమనార్హం.

సరి-బేసి విధానం అవసరం లేదన్న : గడ్కరీ

ఢిల్లీలో మళ్లీ సరి-బేసి వాహనాల స్కీమ్‌ను అమలు చేయనున్నట్లు సీఎం కేజ్రీవాల్ ప్రకటించిన విషయం తెలిసిందే. నవంబర్ 4వ తేదీ నుంచి 15వ తేదీ వరకు సరి-బేసి విధానంలో కార్లు రోడ్లపైకి రానున్నాయి. అయితే సీఎం కేజీ చేసిన ప్రకటనను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తప్పుపట్టారు. ఆ స్కీమ్ అవసరం లేదన్నారు. తాము నిర్మించిన రింగు రోడ్డు వల్ల ఢిల్లీ నగరంలో కాలుష్యం దాదాపు తగ్గినట్లు కేంద్ర రవాణశాఖ మంత్రి అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం రూపొందిస్తున్న స్కీమ్‌ల వల్ల రానున్న రెండేళ్లలో ఢిల్లీ కాలుష్యం నుంచి విముక్తి అవుతుందని గడ్కరీ అన్నారు. ఇప్పుడు ఢిల్లీలో మళ్లీ సరి- బేసి సంఖ్య విధానంలో వాహనాల తిరగడం అనేది అవసరం లేదని అన్నారు.

### కాళేశ్వరం నుంచి బొట్టు నీరుకూడా

# వినియోగంలోకి రాలేదు

**- విద్యుత్ వినియోగానికి భయపడే నీటిని ఎత్తివేయటంలేదు**

**- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

హైదరాబాద్, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఆర్భాటాలు చేయడం తప్ప అక్కడ జరుగుతున్నది ఏమీ లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు.. కాళేశ్వరం ప్రాజెక్టుపై టీఆర్ఎస్ పార్టీ తీరును విమర్శించారు. కాళేశ్వరం వల్లనే రాష్ట్రంలో యూరియా కొరత వచ్చిందని టీఆర్ఎస్ చెబుతుండటం హాస్యాస్పదమని అన్నారు. విద్యుత్ వినియోగానికి భయపడే ప్రభుత్వం నీటిని ఎత్తివేయలేక పోతుందని అన్నారు. ఇప్పటి వరకు 45 టీఎమ్‌సీల నీటిని ఎగువకు పంపే అవకాశం ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి బొట్టు నీరు కూడా వినియోగంలోకి రాలేదని, ఎగువకు తరలించేందుకు నీరు అందుబాటులో ఉన్నా నీరంతా వృధాగా కిందకు వదులుతున్నారు. ఇది ఎవరి అవగాహనా రాహిత్యం అని ప్రశ్నించారు. ఎంత నీరు అందుబాటులో ఉందో అంత నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వ శ్రద్ధ కొరవడినందువల్లే ఉపయోగించుకోలేకపోతున్నారు. పైనుంచి ఆదేశాలు లేకనే తాము ఏమీ చేయలేకపోతున్నామని అధికారులు అంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం నీటిని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని జీవన్‌రెడ్డి సూచించారు. సాధారణ వర్షపాతంతో చెరువులు నిండినా జలజాతర అంటున్నారని, గతంలో ఎన్నడూ చెరువులు నిండలేదన్నట్లు టీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని జీవన్‌రెడ్డి మండిపడ్డారు.

## ఏపీ వార్తలు

# టీడీపీకి రాజీనామా చేసిన తోట త్రిమూర్తులు

**- జగన్ సమక్షంలో 18న వైసీపీ లో చేరిక!**

**- కార్యకర్తల సమావేశంలో ప్రకటన**

**- ఫలించని టీడీపీ నేతల బుజ్జగింపులు**

కాకినాడ, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : తెలుగుదేశం పార్టీని తోట త్రిమూర్తులు వీడనున్నట్టు వస్తున్న వార్తలకు తెరపడింది. టీడీపీకి ఆయన రాజీనామా చేశారు. ఈ విషయాన్ని టీడీపీ కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ఈ నెల 18న సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో ఆయన చేరనున్నారు. వైసీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్ష పదవిని తోట త్రిమూర్తులు ఆశిస్తున్నట్టు సమాచారం. తూర్పుగోదావరి జిల్లాలో కీలక నేత తోట త్రిమూర్తులు కీలక నేతగా ఉన్నారు. త్రిమూర్తులు వైసీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు గత కొద్దిరోజులుగా ప్రచారం సాగుతుంది. అయితే త్రిమూర్తులు కూడా ఈ వ్యవహారంపై స్పందించకపోవడంతో మరింత బలం చేకూరినట్లైంది. ఈ నెల 18న విజయవాడలో జగన్ సమక్షంలో త్రిమూర్తులుతో పాటు ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు వైసీపీలో చేరనున్నట్లు ప్రచారం జరిగింది. ఈనేపథ్యంలో తోట త్రిమూర్తులు వ్యవహారం తెలుసుకున్న అధిష్టానం బుజ్జగించడం మొదలుపెట్టింది. శుక్రవారం టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను రంగంలోకి దింపింది. అధిష్టానం ఆదేశాలు ప్రకారం తోటతో జ్యోతుల భేటీ అయ్యారు. సుమారు అరగంటపాటు ఈ ఇద్దరి మధ్య పార్టీ మార్పుపై చర్చ జరిగింది. అయితే ఈ రోజు జరిగే సమావేశంలో కార్యకర్తలే తన భవిష్యత్ నిర్ణయిస్తారని, తాను ఇప్పుడేమీ చెప్పలేనని జ్యోతులతో.. తోట త్రిమూర్తులు తేల్చిచెప్పారు. దీంతో నెహ్రూ.. ఆయన ఇంటి నుంచి వెనుదిరిగారు. ఇదిలా ఉంటే.. కాపు సామాజిక వర్గానికి చెందిన తోట త్రిమూర్తులు కొన్నాళ్లుగా టీడీపీతో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికంగా చర్చ జరిగింది. ఎన్నికల ఫలితాలు వెల్లడైన కొన్నాళ్లకు టీడీపీలో కాపు నేతలు కొందరు సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి తోట త్రిమూర్తులే అధ్యక్షత వహించారు. పార్టీ మారేందుకే ఈ సమావేశం నిర్వహించారని అప్పట్లో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. అయితే.. టీడీపీనీ వీడనని అప్పట్లో ప్రకటించినప్పటికీ చివరికి వైసీపీలో చేరాలనే నిర్ణయానికొచ్చారు. శుక్రవారం ఈ ఇదే విషయాన్ని కార్యకర్తల దృష్టికి తీసుకొచ్చి పార్టీ మారుతున్నట్లు స్పష్టం చేశారు. టీడీపీ రాజీనామా చేసి, వైసీపీలో ఈ నెల 18న సీఎం జగన్ సమక్షంలో చేరనున్నారు.

### జగన్ వంద రోజుల పాలన..

# టీడీపీపై కక్షసాధింపే!

**- పల్నాడులో వందలమంది బయట తలదాచుకుంటున్నారు**

**- వైసీపీ దాడులకు బలైనవారికోసం శిబిరం పెట్టాం**

**- ఆత్మకూరుకు పిలుపు వరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు?**

**- టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు**

అమరావతి, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ వంద రోజుల పాలన అంతా టీడీపీనేతలపై కక్షసాధించేందుకే సరిపోయిందని టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు విమర్శించారు. టీడీపీ నేతలపైనా, కార్యకర్తల పై దాడులుచేయడంతో ఎంతో మంది కార్యకర్తలు ఊళ్లువదిలి వెళున్నారని అన్నారు. శుక్రవారం అమరావతిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో వైసీపీ దాడులతో ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు. వైసీపీ దహన కాండకు బలైన వారితో శిబిరం పెట్టామని అన్నారు. ప్రభుత్వం అంటే ప్రజకు సేవచేయాలని, ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులదని అన్నారు. కానీ పోలీసులు కూడా వైసీపీ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా పోస్టులపై కేసులు పెట్టకూడదని సుప్రీంకోర్టు చెప్పిందని, అయినా కూడా పోలీసులు టీడీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. వైసీపీ నేతలు టీడీపీపై పోస్టులుచేస్తే మాత్రం పోలీసులు స్పందించడం లేదన్నారు. వంద రోజుల్లో జరిగిన ఘటనలపై వివరాలతో రెండు పుస్తకాలు ముద్రించి డీజీపీకి అందజేశామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అయినా చర్యలు లేవన్నారు. టీడీపీ చేపట్టిన చలో ఆత్మకూరు కార్యక్రమం గొడవలు పడడానికి కాదని, వైసీపీ బాధితులను ఊళ్లోకి తీసుకెళ్లడానికి పోలీసులు సహకరించక పోవడం వల్లనే మేము బయలుదేరాల్సి వచ్చిందన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఛానెల్స్ నిలిపివేయడం దుర్మార్గమైన చర్య అని అచ్చెన్నాయుడు అన్నారు. ఎంఎస్‌వోలతో సమావేశం జరిపి ఆత్మకూరు కార్యక్రమాలు ప్రసరాలు చేశారని కొన్నిఛానెల్స్‌ను నిలిపివేశారని, ఎవరికి ఇష్టమైన ఛానెల్ వారు చూసే హక్కుందని అన్నారు. నిలిపి వేసిన చానెల్స్ ప్రసారం తిరిగి అనుమతించక పోతే ట్రాయ్‌కి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. కేబుల్ ఆపరేటర్లు కూడా ఈవిషయంపై స్పందించాలని అన్నారు. ఫ్రీ చానెళ్లను నిలిపి వేసే హక్కు ఎవరికీ లేదని ఆయన అన్నారు. టీడీపీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ.. కొంత మంది ఉన్నతాధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారన్నారు. బాధితులను జైళ్లలో వేస్తున్నారని డొక్కా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

# నేను దళితులను కించపర్చలేదు

**- చలో ఆత్మకూరును మరుగనపడేసేందుకు వైసీపీ నాటకం**

**- టీడీపీ మహిళా నేత నన్నపనేని రాజకుమారి**

గుంటూరు,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): తాను దళితులను కించపర్చలేదని, వారిని చులకన భావంతో ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, వైసీపీ కావాలనే 'చలో ఆత్మకూరు'ను మరుగునపడేసేందుకు తనపై కుట్ర చేస్తుందని మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపునేని రాజకుమారి అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్‌ఐ అనురాధపై అనుచిత వ్యాఖ్యలు చేశారని వస్తున్న వార్తలు అవాస్తవమని అన్నారు. కావాలంటే బైబుల్, ఖురాన్, భగవద్గీత, దేని పైన అయినా ప్రమాణం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని.. భగవంతుని సాక్షిగా ఇప్పటి వరకూ ఏ తప్పు చెయ్యలేదన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మహిళ కమిషన్ చైర్‌పర్సన్‌గా ఎన్నో విధులు చేపట్టానని, ఏనాడు ఇతరులను ఇబ్బంది పెట్టలేదన్నారు. మంచి పేరును చెడగొట్టేందుకే నాపై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. నేను అనని మాటలను అన్నట్టుగా.. లేనిది ఉన్నట్లుగా నా మీద అభియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాపై కక్ష్య సాదింపు కోసం ఉద్యోగులను లాగొద్దని, నేటికీ ఎస్‌ఐ అనురాధ నాపై బహిరంగంగా ఎక్కడ చెప్పలేదని, 70ఏళ్ళ సీనియర్ నాయకురాలిని గౌరవించటం పోయి ఎందుకిలా దుష్ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చీఫ్ ట్రిక్స్ మానుకోవాలని నన్నపునేని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే నన్నపనేని రాజకుమారి తన పట్ల దురుసుగా ప్రవర్తించిందని ఎస్సై అనురాధ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు నన్నపనేనిపై వైసీపీ, దళిత సంఘాలు మండిపడుతున్నాయి. ఈ క్రమంలో నన్నపనేనిని తక్షణమే అరెస్ట్ చేయాలని.. డీజీపీ గౌతం సవాంగ్‌ను ఎమ్మెల్యే ఆర్కే కలిశారు. నన్నపనేని తక్షణమే అరెస్ట్ చేయాలని వినతిపత్రం అందజేశారు.

# శ్రీశైలానికి పెరిగిన వరద

శ్రీశైలం,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): నారాయణపూర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన 19 గేట్లను అధికారులు ఎత్తివేయడంతో మరోమారు దిగువకు కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. దీంతో 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ నీరు జూరాలకు చేరడంతో జూరాల ప్రాజెక్ట్ 18 గేట్లను అధికారులు ఎత్తివేశారు. 2.44 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. శ్రీశైలం ప్రాజెక్ట్ ఆరు గేట్లను ఎత్తివేశారు. ఇన్‌ఫ్లో- 3 లక్షలు, ఔట్‌ఫ్లో- 2,17,021 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ డ్యాం ఆరుగేట్లను ఎత్తివేశారు. ఇన్‌ఫ్లో- 1.84 లక్షలు, ఔట్‌ఫ్లో- లక్ష క్యూసెక్కులుగా ఉంది.

### కుటుంబరావు సోదరుడి భూ కబ్జా

# స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

విజయవాడ,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): గత చంద్రబాబు నాయుడుప్రభుత్వం అండదండలతో టీడీపీ నేతల కబ్జాల పర్వం ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. విజయవాడ మధురానగర్‌లో టీడీపీ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు చెరుకూరి కుటుంబరావు కుటుంబం కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని శుక్రవారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కబ్జా చేసిన స్థలానికి కుటుంబరావు సోదరుడు పెట్టిన బోర్డులను అధికారులు తొలగించారు. కుటుంబరావు కుటుంబీకుల చేతుల్లో కబ్జాకు గురైన స్థలం గేటుకు జేసీ మాధవీలత నోటీసులు అంటించారు. టీడీపీ హయాంలో కుటుంబరావు కుటుంబీకులు రూ.200 కోట్లకు పైగా విలువ ప్రభుత్వం భూమిని చేజిక్కించుకున్నారు. న్యాయస్థానాలకు వాస్తవాలు తెలుపకుండా వివిధ శాఖలను మేనేజ్ చేసి భారీగా లబ్ది పొందిన విషయం ఇటీవల స్పందన కార్యక్రమానికి అందిన ఫిర్యాదుల ద్వారా వెలుగు చూసింది.

# ఎంపీ సుప్రియాను వేధించిన ట్యాక్సీ డ్రైవర్

**- పోలీసులకు ఫిర్యాదు.. నిందితుడికి జరిమానా**

ముంబయి, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ కుమార్తె, బారామతి ఎంపీ సుప్రియా సులేకు శుక్రవారం ముంబైలోని దాదర్ స్టేషన్‌లో వింత అనుభవం ఎదురైంది. ట్యాక్సీ కావాలా అంటూ ఓ వ్యక్తి దాదర్ స్టేషన్‌లో ఏకంగా ట్రైన్‌లోకి వచ్చి తమను వేధించాడని ఆమె ట్వీట్ చేశారు. కుల్జీత్ సింగ్ మల్హోత్రా అనే వ్యక్తి తన రైల్వే బోగీలోకి వచ్చి ట్యాక్సీ సర్వీస్ గురించి ప్రచారం చేసుకున్నాడని, తనకు ట్యాకీ అవసరం లేదని చెప్పినా వినిపించుకోకుండా తన వెంటపడుతూ తనతో ఫోటో కూడా తీసుకున్నాడని ఆమె దాదర్ స్టేషన్‌లో రైల్వే అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపీ ఫిర్యాదుతో మల్హోత్రాను అదుపులోకి తీసుకున్న అధికారులు నిందితుడికి జరిమానా విధించారు. రైల్వే అధికారులు ఈ ఘటనపై దృష్టిసారించి ప్రయాణీకులకు ఇలాంటి అనుభవం మరోసారి ఎదురవకుండా చర్యలు తీసుకోవాలని, ఆటో డ్రైవర్లు తమ సేవలపై ప్రచారం చేసుకునేందుకు అనుమతి ఉంటే రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో అందుకు అనుమతించరాదని, ట్యాక్సీ స్టాండ్స్‌కే వాటిని పరిమితం చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖను ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేశారు. ట్యాక్సీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని అతనికి జరిమానా విధించామని రైల్వే పోలీసులు వివరించగా వారికి సుప్రియా ధన్యవాదాలు తెలిపారు. ఏ ఒక్కరి వల్ల రైల్వే ప్రయాణీకులకు అసౌకర్యం వాటిల్లరాదని ఆమె పేర్కొన్నారు

## ఏపీ వార్తలు

# మేం ప్రజలకు జవాబుదారులం

### -ట్విటర్‌లో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి

అమరావతి, సెప్టెంబర్ 14(ఆర్ఎన్ఎ) : బీజేపీ నేత సుజనా చౌదరి, మాజీ మంత్రి దేవినేని ఉమలను ఉద్దేశించి వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కార్యదర్శులను పక్కకు నెట్టి... కొత్తగా పార్టీలో చేరిన బాబు కోవర్టులు బీజేపీని కంట్రో ల్‌లోకి తీసుకుంటున్నారని వ్యాఖ్యా నించారు. మొన్న గవర్నర్‌ను కలిసిన సుజనాచౌదరి బృందాన్ని చూస్తే ఈ విషయం అర్థవ ఏవుతుందని విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. మోదీ, అమిత్ షా కంటే ఈ బానిసలకు చంద్రబాబే ముఖ్యమన్నారు. అనంతరం మరో ట్వీట్‌లో దేవినేని ఉమపై విజయసాయిరెడ్డి ధ్వజమెత్తారు. కొద్ది రోజులు ఓపిక పట్టు ఉమా! రివర్స్ టెండర్లు, జ్యుడిషల్ కమిషన్ వల్ల ఫలితా లెలా ఉంటాయో తెలుస్తుంది అంటూ ట్వీట్ చేశారు. మీ వేల కోట్ల దోపిడీ కూడా బయట పడుతుందని, నాలుగేళ్లలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని జగన్ మాటిచ్చారని, మేం ప్రజలకు జవాబుదారులం, పచ్చ దొంగలకు కాదని విజయసాయిరెడ్డి ట్వీట్‌లో పేర్కొన్నారు.

### జనరంజక హామీలిచ్చి..

# జనవిరుద్ధ పాలన సాగించారు

- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి
- ప్రభుత్వ విధానాలతో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పోతున్నాయి
- ఇసుక దోపిడీలో గత ప్రభుత్వాన్ని మించిపోతున్నారు.
- వచ్చే ఎన్నికలకు సిద్ధంచేయడం కోసమే వాలంటీర్లుగా వైసీపీ కార్యకర్తలు
- పోలవరం పనులు నిలిచిపోవడం ప్రభుత్వ తప్పిదమే
- వైసీపీ నిర్ణయం రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టడమే
- ప్రాజెక్టులో అవినీతి జరిగితే తప్పకుండా విచారణ చేయాలి
- కోడికత్తి, వివేకా హత్యకేసులపై సీబీఐ విచారణకు కేంద్రాన్ని కోరతాం
- మా నివేదికపై స్పష్టమైన వివరణ ఇవ్వాలి
- లేకపోతే వైసీపీ సర్కార్‌పై పోరుతప్పదు
- వైసీపీ 100రోజుల పాలనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

అమరావతి, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : వైసీపీ 100రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, జనరంజక హామీలతో అధికారంలోకి సీఎం జగన్మోహన్‌రెడ్డి.. జన విరుద్ధ పాలనను సాగించారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 100రోజుల పాలనపై జనసేన పార్టీ నివేదికను విడుదల చేసింది. శనివారం ఉదయం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ నివేదికను విడుదలచేశారు. మొత్తం తొమ్మిది అంశాలతో కూడిన 33 పేజీల నివేదికను పవన్ వెల్లడించారు. ఇసుక విధానం, పెట్టుబడులను ఆకర్షించడంలో వైఎస్ఆర్సీపీ సర్కారు విఫలమైందని ఆరోపించారు. పోలవరం, ప్రజారోగ్యం పడకేసిందని విమర్శించారు. ప్రభుత్వానికి పారదర్శకత, దార్శనికత లోపించిందని పవన్ ధ్వజమెత్తారు. అమరావతి, గృహనిర్మాణంపై కూడా పవన్ తన నివేదికలో చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. జగన్ సర్కారు పనితీరుపై ఏడాది వరకు మాట్లాడే అవకాశం తొలుత భావించామని, మూడున్నర నెలల్లోనే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో వ్యతిరేకతను తీసుకొచ్చాయని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ఇసుక మాఫియా నడిచిందని, వీటిని అరికడతామని గతంలో చెప్పిన వైఎస్ఆర్సీపీ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు 19లక్షల 34వేల మంది రోడ్డునపడ్డారని దుయ్యబట్టారు. ఇసుక కొరత వల్లే వారంతా ఉపాధికోల్పోయారని, వంద రోజుల్లో ఇసుక విధానాన్ని తీసుకురాలేకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. నవరత్నాలు జనరంజకమే గానీ, పాలన మాత్రం జనవిరుద్ధమని ఎద్దేవా చేశారు. చౌకబారుగా కాకుండా లోతైన పరిశీలన చేసిన తర్వాతే విమర్శలు చేస్తున్నట్టు పవన్ స్పష్టం చేశారు. ఆర్థిక శాఖపై సీఎం డ్యాష్ బోర్డులో ఎలాంటి సమాచారం లేదని, ప్రకాశం జిల్లాకు రావాల్సిన పరిశ్రమలు పక్క రాష్ట్రానికి పోతున్నాయని తూర్పారబట్టారు. శాంతి భద్రతలు క్షీణించాయని, పాఠశాలల్లో మౌలికవసతులు లేవని, దిగుబడులు తగ్గిపోయాయని నివేదికలో పవన్ వివరించారు. తెలుగుదేశం హయాంలో జన్మభూమి కమిటీలు ఎంత దెబ్బతీశాయో, ఇప్పుడు గ్రామ వాలంటీర్ వ్యవస్థ వల్ల అంతే నష్టం జరుగుతుందని జనసేనాని విమర్శించారు. వచ్చే ఎన్నికలకు సిద్ధం చేయడం కోసం వైసీపీ కార్యకర్తలను వాలంటీర్లుగా తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక వైసీపీ నేతలు ఓ సంస్థ ఎండీని బెదిరించారని, ఇలా అయితే రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా వస్తాయని పవన్ నిలదీశారు. కృష్ణానదికి వరదలొస్తే మంత్రులు మాజీ ముఖ్యమంత్రి ఇంటి చుట్టూ తిరిగారని, అమాత్యులు బాధ్యతయుతంగా వ్యవహరించిలేదని ధ్వజమెత్తారు. మంత్రి పదవులను హనీమూన్‌లా భావిస్తున్నారని విమర్శించారు. రైతులు విత్తనాల కోసం క్యూలో నిలబడి ప్రాణాలు కోల్పోతే మంత్రులు కనీసం సానుభూతి చూపకుండా మాట్లాడటం బాధాకరమని అన్నారు. డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణలో సన్నద్ధత లోపించిందని దుమ్మెత్తిపోశారు. కిడ్నీ వ్యాధిగ్రస్థులకు రూ.15వేలు పెన్షన్ ఇస్తామన్నారని, ఈ మూడు నెలల్లో ఎన్ని పింఛన్లు అందాయో తెలియదని పవన్ ఎద్దేవా చేశారు. పోలవరం నిర్మాణ పనులు నిలిచిపోవడం ముమ్మాటికీ ప్రభుత్వ తప్పిదమేనని ఉద్ఘాటించారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపేయడం రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టడమేనని ధ్వజమెత్తారు. ప్రాజెక్టులో అవినీతి జరిగితే తప్పకుండా విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కోడికత్తి, వివేకా హత్యకేసులపై ఇంకా తేల్చలేదు..

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన కోడికత్తి, వివేకా హత్య కేసులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని వ్యాఖ్యానించారు. కోడికత్తి కేసుపై గతంలో సీబీఐ విచారణకు ఆదేశించాలని ఈ సందర్భంగా పవన్ డిమాండ్ చేశారు. కోడికత్తి, వివేకా హత్యకేసులు ఇంతవరకు తేల్చలేదని, ఈ రెండు ఉదంతాలపై పోలీసుశాఖ దృష్టిసారించాలని పవన్ అన్నారు. లేదంటే సీబీఐ విచారణ జరిపించాలని కేంద్రాన్ని కోరతామన్నారు. మూడు నెలల్లో వైసీపీ చేసింది ఒకే పని ప్రజావేదికను కూల్చడం.. వైసీపీకి ఇచ్చిన 100రోజుల గడువు ముగిసిందన్నారు. ఇక క్షేత్రస్థాయి, రాజకీయ పోరాటాలు చేస్తామని, మా నివేదికపై స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే పోరు తప్పదని వైసీపీ సర్కార్‌ను పవన్ ఒకింత హెచ్చరించారు.

నాగార్జున హైస్కూల్ మగ్దూంనగర్, జగద్గిరిగుట్ట
మరియు
తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ
సంయుక్తాధ్వర్యంలో
డా॥ కూర్మాచలం శంకరస్వామి
రచించిన
సుజ్ఞాన గీత
సామాజిక చైతన్య వ్యాసాలు
గ్రంథా విష్కరణ సభ
తేది : 15-09-2019, ఆదివారం, ఉదయం 10.00 గం॥లకు
వేదిక : నాగార్జున హైస్కూల్ మగ్దూమ్‌నగర్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, మెడ్చెల్, మల్కాజిగిరి జిల్లా
సభాధ్యక్షులు
శ్రీమాన్ కందుకూరి శ్రీరాములు గారు
ప్రముఖకవి, అధ్యక్షులు, తెరసం, జంటనగరాలు
తెలంగాణ నాల్గవ ఆవిర్భావ దినోత్సవ పురస్కార గ్రహీత
ముఖ్య అతిథి, గ్రంథావిష్కరణ
శ్రీమాన్ బైస దేవదాసు గారు
ప్రధాన సంపాదకులు, నేటి నిజం, దినపత్రిక
గ్రంథ స్వీకర్త
శ్రీమాన్ బోయినపల్లి కిషన్‌రావు గారు
కరెస్పాండెంట్ నాగార్జున హైస్కూల్,మగ్దూంనగర్, జగద్గిరిగుట్ట
విశిష్ట అతిథులు
డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ గారు
ప్రముఖ కవి, విమర్శకులు, తొలి తెలంగాణ కాళోజీ పురస్కార గ్రహీత
ఆచార్య వెల్దండ నిత్యానందరావు గారు
పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం
డాక్టర్ నాళేశ్వరం శంకరం గారు
ప్రముఖ కవి, అధ్యక్షులు,తెలంగాణ రచయితలసంఘం

నాగార్జున హైస్కూల్ మగ్దూంనగర్, జగద్గిరిగుట్ట
మరియు
తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ
సంయుక్తాధ్వర్యంలో
డా॥ కూర్మాచలం శంకరస్వామి
రచించిన
సుజ్ఞాన గీత
సామాజిక చైతన్య వ్యాసాలు
గ్రంథా విష్కరణ సభ
తేది : 15-09-2019, ఆదివారం, ఉదయం 10.00 గం॥లకు
వేదిక : నాగార్జున హైస్కూల్ మగ్దూమ్‌నగర్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, మెడ్చెల్, మల్కాజిగిరి జిల్లా
సభాధ్యక్షులు
శ్రీమాన్ కందుకూరి శ్రీరాములు గారు
ప్రముఖకవి, అధ్యక్షులు, తెరసం, జంటనగరాలు
తెలంగాణ నాల్గవ ఆవిర్భావ దినోత్సవ పురస్కార గ్రహీత
ముఖ్య అతిథి, గ్రంథావిష్కరణ
శ్రీమాన్ బైస దేవదాసు గారు
ప్రధాన సంపాదకులు, నేటి నిజం, దినపత్రిక
గ్రంథ స్వీకర్త
శ్రీమాన్ బోయినపల్లి కిషన్‌రావు గారు
కరెస్పాండెంట్ నాగార్జున హైస్కూల్,మగ్దూంనగర్, జగద్గిరిగుట్ట
విశిష్ట అతిథులు
డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ గారు
ప్రముఖ కవి, విమర్శకులు, తొలి తెలంగాణ కాళోజీ పురస్కార గ్రహీత
ఆచార్య వెల్దండ నిత్యానందరావు గారు
పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం
డాక్టర్ నాళేశ్వరం శంకరం గారు
ప్రముఖ కవి, అధ్యక్షులు,తెలంగాణ రచయితలసంఘం

# షార్ కేంద్రం వద్ద భద్రత కట్టుదిట్టం

### అధికారుల హెచ్చరికలతో తనిఖీలు ముమ్మరం

నెల్లూరు,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికతో నెల్లూరు జిల్లాలోని భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) వద్ద అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. దక్షిణ తీర ప్రాంతం మీదుగా ఉగ్రవాదులు దేశంలోకి చొరబడే అవకాశం ఉందని కేంద్ర నిఘా వర్గాలు శుక్రవారం హెచ్చరికలు జారీ చేశాయి. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. బంగాళాఖాతంలో 50 నాటికల్ మైళ్ళ మేర సీఐఎస్ఎఫ్, మెరైన్ పోలీసుల విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. షార్ తీరంలో తిరిగే పడవలపై మరింత నిఘా పెట్టారు. తీర ప్రాంతంలో రోజూ కన్న మరింత ఎక్కువ బలగాలను మోహరించిన గస్తీని కట్టుదిట్టం చేశారు. మరోవైపు శ్రీహరికోట మొదటి, రెండో గేటు వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. కొత్తవారి కదలికలపై నిఘా ఉంచారు. శ్రీహరికోట సమీపంలోని అడవుల్లో బలగాలు కూంబింగ్ చేపట్టారు. అలాగే రొ÷-టటెల పండుగ సందర్భంగా వేనాడు దర్గాకు వచ్చే వాహనాల తనిఖీలు ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని ప్రశ్నిస్తున్నారు.

# పల్లెనిద్ర తో ప్రగతికి బాటలు: కలెక్టర్ హనుమంతరావు.!!



సంగారెడ్డి సెప్టెంబర్ 14 (నేటినిజం ప్రతినిధి) పల్లె ప్రగతి కోసం ప్రజలకు దగ్గర అయ్యేందుకు బృహత్తరమైన పల్లెనిద్ర కార్యక్రమాన్ని జిల్లాలో చేపడుతున్నామని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు శుక్రవారం రాత్రి కంది మండలంలోని చర్లగూడెం లో డిపిఓ వెంకటేశ్వర్లు తో పాటు కలెక్టర్ హనుమంతరావు గారు పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామ సభ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజలకు అధికారులు దగ్గరై సమస్యలను తీర్చేందుకు పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఎంపిక చేయబడిన గ్రామాల్లో జిల్లా అధికారులు బస చేస్తున్నారని చెప్పారు పల్లెలో తిష్ట వేసిన ప్రజాసమస్యలు తెలుసుకుని పల్లె ప్రగతి లో భాగంగా అన్ని రంగాల్లో గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. శనివారం నాడు కాలినడకన గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలతో పాటు గ్రామంలో అలుముకొని ఉన్న సమస్యలను తెలుసుకొని అప్పటికప్పుడు పరిష్కరించే చర్యలు తీసుకున్నారు. గ్రామస్తులు ఆయా కమిటీ సభ్యులు యువకులు సంఘటితం గావించి ఊరంతా శ్రమదానం కార్యక్రమాలను చేపట్టారు. సంగారెడ్డి జిల్లా అంతటా అన్ని గ్రామాల్లోనూ పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ కాల్వ సరళ పుల్లారెడ్డి, ఎంపీడీవో రంగాచారి, గ్రామ సర్పంచ్ కంది సత్యనారాయణ, తాసిల్దార్ సరస్వతి, ఎం పి టి సి భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని చప్టా(కె) గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నిద్ర చేశారు. అందోల్ నియోజకవర్గం లోని అల్మాయిపేటలో జిల్లా పరిషత్ సీఈఓ టి.రవి పల్లెనిద్ర గావించారు.

# నిమజ్జన సంబరాలలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి..!!



సంగారెడ్డి సెప్టెంబర్ 14 (నేటినిజం ప్రతినిధి) సంగారెడ్డి శాసనసభ్యుడు తూర్పు జయప్రకాష్ రెడ్డి తన మాటలను హృదయంలో ఉన్న కార్యాచరణ భావాలను కార్యాచరణ భావాలను వెళ్లబుచ్చారు. గురువారం సంగారెడ్డిలో గణనాథుని నిమజ్జనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలు ఎప్పుడు ఎక్కడ దైవ భక్తి శ్రద్ధలతో ఎక్కడ దైవ భక్తి శ్రద్ధలతో దైవ భక్తి శ్రద్ధలతో ఏ కార్యము జరుపుకున్న జరుపుకున్న వారితో కలిసి మమేకమై ఉండడమే నాకు చాలా ఆనందంగా ఉంటుంది అన్నారు అన్నారు. తన కుటుంబంతో పాటు నియోజకవర్గ ప్రజలందరికీ విఘ్నేశ్వరుడు చల్లంగా చూడాలని అన్నారు .హిందూ ముస్లిం క్రైస్తవ సోదరులు జరుపుకునే మహా పండుగలలో పండుగలలో వారితో ఉండటమనేది భక్తి భావాలతో కూడిన పారాయణం కనిపిస్తోందన్నారు. ఏది ఏమైనా సంగారెడ్డి పట్టణం తో పాటు పాటు తో పాటు పాటు సదాశివపేట కొండాపూర్ కంది మండల మండల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు అన్నారు. కానీ ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలు పడ్డాయి అన్నారు కలెక్టరేట్ భవనం మున్సిపల్ భవనం నాలుగు లైన్లు రోడ్లు లైన్లు రోడ్లు నాలుగు లైన్లు రోడ్లు లైన్లు రోడ్లు రోడ్లు ఇంటింటికి నల్ల కలెక్షన్ లు లు కలెక్షన్ లు లు రాజీవ్ పార్క్ శిల్పారామం మహబూబ్‌నగర్ శిల్పారామం మహబూబ్నగర్ చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి వీధి వీధి లో సిమెంట్ సిమెంట్ లో సిమెంట్ సిమెంట్ రోడ్లు పేదలకు ఇళ్లు ఐఐటి విద్యా రంగం అభివృద్ధి అగ్రికల్చర్ కళాశాల తదితర పనులు చేశామన్నారు.ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు, ప్రజల ఆశీస్సులతో అండదండలు అందించిన కొలది ఎల్లప్పుడు సంగారెడ్డి అభివృద్ధి కొరకు సాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు గణనాథుని ఊరేగింపులో ప్రజలతో కలిసి జరుపుకుని ప్రజలను సంతోష పెట్టారు. సంబరాల్లో భాగంగా చైతన్య యువజన సంఘం ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద లడ్డుని రూపాయలు 8.50 లక్షలకు వేలం పాడి దక్కించుకున్నారు.

# ప్రభుత్వ సహకారంతో మత్స్యకారుల అభివృద్ధి: ఎమ్మెల్యే జగ్గారెడ్డి..!



సంగారెడ్డి సెప్టెంబర్ 14 (నేటినిజం ప్రతినిధి ప్రతినిధి) మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వం చేపపిల్లలను పంపిణీ చేస్తుందని పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాత చెరువు లో లో చెరువు లో లో చేపపిల్లలను వదిలారు కట్ల, రహు, మిరిగే రకాలకు చెందిన దాదాపు 92 వేల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో మత్స్యకారులు అభివృద్ధి చెందాలన్నారు. చిమ్నాపూర్ కు అనుబంధంగా ఉన్న పాత చెరువు లో ప్రతి ఏటా చేపపిల్లలను వదులుతున్నారు ప్రతి ఏటా చేపపిల్లలను వదులుతున్నారు. ఐఐటీ వచ్చినప్పటి నుండి ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందిందని, భూముల ధరలు ఒక్కసారిగా పెరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. ఐఐటి ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు, దాదావు 19 వేల మంది విద్యార్థులు 5 వేల మంది ఉద్యోగులతో పనిచేయనున్నారు, చుట్టుపక్కల గ్రామాల గ్రామాల ప్రజాలందరికీ ఐఐటీలో తప్పకుండా ఉద్యోగాలు వస్తాయని, భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ప్లాట్లు ఇప్పిస్తానని ఇప్పిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లో. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇప్పటివరకు తను గ్రామాల్లో పర్యటించలేదని, నవంబర్ నుంచి అన్ని గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి కొండల్ రెడ్డి, ఎంపీపీ సరళ, వైస్ ఎంపీపీ లక్ష్మణ్, ఎంపిటిసి నందకిషోర్, సర్పంచులు రుద్రారం ప్రమీల, విమల, తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో రంగాచార్యులు, ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గున్నాల నరసింహులు, అధికారి శ్రీశైలం, మత్స్య సహకార సంఘం సభ్యులు వీరేశం, అశోక్, లక్ష్మయ్య, రాకేష్, కనకయ్య, బిక్షపతి, రాందాస్, నేతలు కాల్వ పుల్లారెడ్డి పాల్గొన్నారు.



*30 రోజుల ప్రణాళికలో భాగంగా కంది మండల్ కాశిపుర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల అంగన్వాడీ భవనాలను సందర్శించిన కలెక్టర్ హన్మంతరావు*

# పాక్ జవాన్లను హతమార్చిన భారత్ ఆర్మీ

**- తెల్లజెండాలు చూపించి.. మృతదేహాలను తీసుకెళ్లిన పాక్ ఆర్మీ**

**- ఆలస్యంలో వెలుగులోకి ఘటన.. వైరల్‌గా మారిన వీడియో**

పూంచ్, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): సరిహద్దులో భారత్‌ను కవ్విస్తున్న పాక్ ఆర్మీకి భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చింది. భారత ఆర్మీ పోస్టులు, సరిహద్దు గ్రామాలపై బుల్లెట్ల వర్షం కురిపిస్తున్న పాక్ కుట్రను తిప్పికొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు పాక్ రేంజర్లు చనిపోయారు. దీంతో తెల్లజెండాను చూపిస్తూ వచ్చిన పాక్ జవాన్లు తమ సైనికుల మృతదేహాలను పట్టుకెళ్లారు. ఈ నెల 11వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సరిహద్దులో నియంత్రణ రేఖ(ఎల్వోసీ) వెంట ఉన్న హాజీపూర్ సెక్టార్ లో భారత ఆర్మీ పోస్టులపై ఈ నెల11న పాక్ బలగాలు భారీఎత్తున కాల్పులకు తెగబడ్డాయి. దీంతో భారత ఆర్మీ వారి కుట్రను దీటుగా తిప్పికొట్టింది. పాక్ ఆర్మీ పోస్టులు లక్ష్యంగా విరుచుకుపడింది. భారత్ తీవ్రంగా ప్రతిస్పందించడంతో పాక్ బలగాలు తోకముడిచాయి. అయితే భారత్ చేసిన దాడిలో పాక్ ఆర్మీలోని ఇద్దరు రేంజర్లు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆర్మీ నిబంధనల ప్రకారం పాక్ సైనికులు కొందరు తెల్లజెండాతో ముందుకు వచ్చారు. తెల్లజెండాను చూపితే కాల్చవద్దని అర్థం. దీంతో భారత బలగాలు తమనుతాము నియంత్రించుకున్నాయి. ఈ సందర్భంగా తమవారి మృతదేహాలను పాక్ తీసుకెళ్లింది. ఈ ఘటనకు సంబంధించి భారత ఆర్మీ విడుదల చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇదిలా ఉంటే జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ జిల్లా బాలాకోట్, మెందార్ సెక్టార్లలో పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు దిగింది. నియంత్రణ రేఖ (ఎల్వోసీ) వద్ద పహారా కాస్తున్న భారత సైనికులు పాకిస్తాన్ కాల్పులను సమర్థంగా తిప్పికొడుతున్నారు.

## నేడు కైతికాలు దండారి పుస్తకావిష్కరణ

నిర్మల్,సెప్టెంబర్14 (ఆంఎన్ఎ): ఉట్నూర్ మండల కేంద్రంలోని బీఈడీ కళాశాలలో ఈనెల 15 ఆదివారం కైతికాలు దండారి పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉట్నూర్ సాహితీ వేదిక వ్యవస్థాపకులు మెస్రం మనోహర్ అన్నారు. ఆత్రం మోతీరాం రచించిన కైతికాలు దండారి పుస్తకంలో ఆదివాసీల చరిత్ర సంబంధించిన విషయాలు పొందుపర్చారన్నారు. చిన్న కవితలతో ప్రారంభించిన కొలాం కవి ఆత్రం మోతీరాం నేడు పుస్తక రచన స్థాయికి ఎదగడం సంతోషకరం అన్నారు. కైతికాల సృష్టికర్త గోస్కుల రమేశ్, తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కార గ్రహీత సబ్బని లక్ష్మీనారాయణ, ఉట్నూర్ సాహితీ వేదిక వ్యవస్థాపకుడు గోపగాని రవీందర్ ఈ కార్యక్రమానికి వస్తున్నారన్నారు. కవులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లాల్లో చురుకుగా ఓటర్ల నమోదు

## కొత్తగా ఓటర్ల నమోదుకు అవకాశం

## మార్పులు,చేర్పులు చేస్తున్న అధికారులు

హైదరాబాద్,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): జిల్లాల్లో ఎలక్టోరల్ వెరిఫికేషన్ ప్రోగ్రాంను విజయవంతం చేసేందుకు అధికారులు సూపర్‌వైజర్లు, విద్యార్థులు, బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎలక్టోరల్ వెరిఫికేషన్ ప్రోగ్రాం రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా కొనసాగుతున్నది. ఈ నెల 1 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు తమ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు తమ మొబైల్ ఫోన్‌లో ఎన్నికల సంఘం ప్రత్యేకించి రూపొందించిన యాప్‌ను వారు ఇన్‌స్టాల్ చేసుకుని ఓటరు జాబితా ఆధారంగా తప్పులుంటే సరిచేస్తున్నారు. వెరిఫికేషన్ ప్రోగ్రాంకు ఓటర్ల నుంచి మంచి స్పందన వస్తుందని అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల సంఖ్యక్రమంలో పోలింగ్ బూత్ అధికారులను నియమించారు. ఎలక్టోరల్ వెరిఫికేషన్ ప్రోగ్రాంలో భాగంగా బీఎల్‌లవోలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితాలో ఉన్నవారి పేర్లను పరిశీలిస్తూ వారికి ఓటరు కార్డులు ఉన్నాయా లేవా అనే వివరాలను తెలుసుకుంటున్నారు. పేర్లు సరిగా ఉన్నాయా లేదా అనే విషయాలు తెలుసుకోవడంతో పాట ఏమైనా తప్పులు ఉంటే అప్పటికప్పుడు తమ వద్ద ఉన్న మొబైల్‌యాప్‌లో సరిచేస్తున్నారు. ఎన్వీఎస్పీ పోర్టల్‌లో సైతం ఓటర్లు జాబితాలో తమ వివరాలను చూసుకునే తప్పులుంటే సరిచేసుకునే అవకాశం కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోనేలా ఓటరు జాబితాను పకడ్బందీగా తయారు చేసేందుకు కేంద్రం ఎన్నికల సంఘం ఎలక్టోరల్ వెరిఫికేషన్ ప్రోగ్రాంను చేపట్టింది. బీ ఎల్‌వోలు ఇంటింటా ఓటరు వివరాలను పరిశీలిస్తారు. ఓటర్లు తమ వ్యక్తిగత వివరాలు, పేరు, ఫొటో, పుట్టిన తేదీ, వయస్సు, చిరునామా తప్పులుంటే సరిచేసుకోవచ్చు. ఇందుకు అవసరమైన ధ్రువీకరణపత్రాలను ఓటర్లు బీఎల్‌వోలకు ఇవ్వాల్సి ఉంటుంది. పోస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ప్రభుత్వ ఉద్యోగులకు జారీ చేసే ఐడెంటిటీ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ వాటిని చూపించాలి. ఈ కార్యక్రమంలో భాగంగా పది మంది బీఎల్‌వోలకు ఒక సూపర్‌వైజర్‌లను నియమించారు. రెవెన్యూ శాఖలో పనిచేసే వీఆర్వోలు, సీనియర్ అసిస్టెంట్‌లు, గిర్దావర్‌లు సూపర్‌వైజర్‌గా నియమించగా వీరిపై తహసీల్దార్‌లు మండల పర్యవేక్షకులుగా కొనసాగుతారు. నియోజకవర్గ పర్యవేక్షలుగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1-1-2020 నాటికి 18 సంవత్సారాలు నిండిన వారు కొత్తగా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం కల్పించగా కొత్త ఓటర్లు సైతం జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## తెలుగు ఎంపీలకు..

# స్టాండింగ్ కమిటీలో కీలక పదవులు

**- పలు శాఖలకు కమిటీ ఛైర్మన్లుగా నియామకం**

న్యూఢిల్లీ, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల్లో పలువురి తెలుగు ఎంపీలకు కీలక పదవులు లభించాయి. పలు శాఖలకు ఛైర్మన్ పదవులను నియమకం య్యారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ స్నేహలత శ్రీవాస్తవ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. వాణిజ్య శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ విజయసాయిరెడ్డి, హోంశాఖ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ ఆనంద్ శర్మ, ఆర్థిక స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ జయంత్ సిన్హా, మానవ వనరుల శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, జతీయ పరిశ్రమల స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కే కేశవరావు, శాస్త్ర సాంకేతిక వ్యవహారాల స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ జయరామ్ రమేష్, వాణా టూరిజం సాంస్కృతిక వ్యవహారాల స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ టీజీ వెంకటేష్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ రామ్ గోపాల్ యాదవ్, సిబ్బంది వ్యవహారాలు న్యాయశాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ గా భూపేంద్ర యాదవ్, వ్యవసాయ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ జి. గౌదర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ శశిథరూర్, రక్షణశాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ జువల్ ఓరం, విద్యుత్ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రాజీవ్ రంజన్ సింగ్, పట్టణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్, రైల్వేశాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రాధామోహన్ సింగ్, పెట్రోలియం నేచురల్ గ్యాస్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రమేష్ బి దూరి, కార్మిక శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ భర్తృహరి మెహతాబ్, విదేశాంగశాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ పీపీ. చౌదరి, ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ సుదీప్ బందోపాధ్యాయ, జలవనరుల శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ సంజయ్ జైస్వాల్, కెమికల్ ఫర్టిలైజర్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కనిమొళి, గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ ప్రతాప్ జాదవ్, బొగ్గు ఉక్కు శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రాకేష్ సింగ్, సామాజిక న్యాయ శాఖ స్టాండింగ్ కమిటీఛైర్మన్ రమాదేవిలను నియమించారు. ఈ కీలక పదవి విజయసాయికి వరించడంపై వైసీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. కాగా.. ఈ కమిటీలో మాగుంట శ్రీనివాసులురెడ్డి, నామా, కేశినేని నానిని సభ్యులుగా నియమిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. మొత్తానికి చేస్తే తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఢిల్లీలో కీలక పదవులు వరించడం విశేషం.

## మన ఊరును మనమే బాగు చేసుకోవాలి

యాదాద్రి,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): ప్రజల్లో మా ఊరు మా వీధి, మా రోడ్డు అనే భావన వచ్చి వాటన్నింటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని యాదాద్రి జిల్లా జడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. బాధ్యతగా పనిచేసే గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రజల సమగ్రాభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ 30 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఒకరోజు శ్రమదానం చేసి గ్రామాలను బాగు చేయాలని సూచించారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూసుకోవాలన్నారు. నెల రోజుల్లో గ్రామంలో అందరికి మరుగుదొడ్లు ఏర్పాటయ్యేలా చూస్తానని అందుకోసం ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అధికారులను కోరారు. గ్రామంలో పాత బావుల బొందలు, పిచ్చి మొక్కలు ఎక్కడ ఉన్నా తొలగించాలని సూచించారు. ఎవరి బాధ్యత వారు తెలుసుకోవటానికే 30 రోజుల ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.

# గ్రామాల్లో చురుకుగా పారిశుద్ధ్య పనులు

కామారెడ్డి,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 30రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా స్థానికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఆయా గ్రామాల్లోని వీధుల్లో పర్యటించి.. సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని తీసుకున్న నిర్ణయంతో ప్రజలు కూడా కదలి వస్తున్నారు. పల్లెలను ప్రగతి బాటలో పయనించేలా చేసేందుకు సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు.. అన్ని గ్రామాల్లో తొలి రోజు గ్రామ సభలు నిర్వహించి.. సీఎం కేసీఆర్ సందేశాన్ని చదివి వినిపించారు. ప్రత్యేక ప్రణాళిక ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించారు.. పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా పర్యటించారు. గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకోవడం, పచ్చదనం పెంచే కార్యక్రమాలు చేపట్టడం, ప్రజల భాగస్వామ్యాన్ని విస్తృతంగా పెంపొందించడం, నియంత్రిత పద్ధతిలో నిధుల వినియోగం, ప్రజాప్రతినిధులు, అధికారుల్లో జవాబుదారీతనం పెంచడం వంటి లక్ష్యాలతో చేపట్టిన ఈ కార్యక్రమంతో ప్రజల్లో ఆసక్తి పెరగడంతో పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. గ్రామ పంచాయతీలకు మండల స్థాయి అధికారులను, మండలాలకు జిల్లా స్థాయి అధికారులను ఈ 30రోజుల ప్రత్యేక కార్యక్రమ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారులను నియమించారు. వీరితో పాటు ఎంపీడీవోలు, ఎంపీవోలు ఆయా గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షిస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో మొక్కలను నాటే ప్రదేశాలను గుర్తించడం, నర్సరీలను ఏర్పాటు చేయడం కోసం స్థలాల ఎంపిక, శ్మశాన వాటికల నిర్మాణం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రామాల్లో ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తించి.. పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. గ్రామసభలు నిర్వహించి.. వార్షిక, పంచవర్ష ప్రణాళికలు రూపొందించనున్నారు. ఈ ప్రకారమే గ్రామాల్లో పనులు చేపట్టి.. నిధుల వినియోగం చేయనున్నారు.

# యురేనియం తవ్వకాలను అడ్డుకుంటాం

**–టిఆర్ఎస్‌లో అసంతృప్తి భగ్గమనక తప్పదు: కోమటిరెడ్డి**

నల్గొండ,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): ప్రాణాలైనా అర్పించి యురేనియం తవ్వకాలను అడ్డుకుంటామని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి స్పష్టం చేశారు.యురేనియం తవ్వకాలతో సర్వనాశనం కావడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, ప్రకృతి విధ్వంసానికి ఒడిగట్టే చర్యలను అడ్డుకుని తీరుతామని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కోమటిరెడ్డి విమర్శలు గుప్పించారు. రైతులను మోసం చేసి కేసీఆర్ ఎన్నికల్లో గెలిచారని కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు రైతుల ఉసురు తగులుతుందని, ప్రాజెక్టుల పేరుతో మూడు లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. టీఆర్ఎస్‌లో ముసలం పుట్టిందని, అధినేత తీరును ఎమ్మెల్యేలు వ్యతిరేకిస్తున్నారని ఎంపీ కోమటిరెడ్డి అన్నారు. మంత్రి పదవి ఇస్తానని చెప్పి నాయిని లాంటి నేతనే మోసం చేశాడంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోందని ఎంపీ కోమటిరెడ్డి స్పష్టం చేశారు. అధినేత తీరును వ్యతిరేకిస్తున్నవారిని తెలంగాణ భవన్‌కు పిలిచి కాళ్లు పట్టుకుని పార్టీలో ఉంచుతున్నారని ఎంపీ కోమటిరెడ్డి విమర్శించారు. అయినా అసమ్మతి భగ్గుమనక తప్పదన్నారు.

# ఇంకా ఎన్నిలీటర్ల రక్తం చిందాలనుకుంటున్నారు?

**- శుభశ్రీ మృతిపై తమిళ సర్కార్‌కు మద్రాస్ హైకోర్టు చీవాట్లు**

**- అక్రమ హోర్డింగ్స్‌లపై ఏర్పాటుచెయ్యొద్దని ఆదేశాలిచ్చాం**

**- తమ ఆదేశాలు ఎందుకు అమలుచేయడంలేదు?**

**- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు**

చెన్నై, సెప్టెంబర్14(ఆంఎన్ఎ): దక్షిణ చెన్నై పరిధిలోని పల్లికరనైలో ఫ్లెక్సీ కూలిన సంఘటనలో శుభశ్రీ (23) అనే యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై హైకోర్టు సీరియస్‌గా స్పందించింది. ఈ ఘటనపై మద్రాస్ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇంకా ఎన్ని లీటర్ల రక్తం చిందాలనుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వంపై హైకోర్టు మండిపడింది. అక్రమ హోర్డింగ్స్ ఏర్పాటుపై గతంలోనే ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కోర్టు సీరియస్ అయింది. తమ ఆదేశాలను ఎందుకు అమలు చేయడం లేదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడులో ఏ ప్రభుత్వం ఉన్నా ఇదే నిర్లక్ష్యమా అని హైకోర్టు ప్రశ్నించింది. ఫ్లెక్సీలు లేకుండా నేతల పెళ్లిళ్లు జరగవా అంటూ న్యాయమూర్తి మండిపడ్డారు. మధ్యాహ్నం లోపు బీచ్‌రోడ్‌లో రాజకీయ బ్యానర్లు తొలగించాలని కోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ప్రజల ప్రాణాలంటే అధికారులకు లెక్కలేదా అని కోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని మద్రాస్ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే.. ప్రమాదంలో మరణించిన శుభశ్రీ ఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల లో బీటెక్ పూర్తి చేసి తురైపాక్కంలోని ఓ ప్రైవేటు ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. శుభశ్రీ గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో బైక్‌పై ఇంటికి బయలు దేరింది. ఆమె పల్లికరనై మీదుగా వెళుతున్న సమయంలో ఆ ప్రాంతంలో వివాహ రిసెప్షన్ సందర్భంగా అన్నాడీఎంకే కార్యకర్తలు రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ నేలకొరిగింది. దీనిని గుర్తించిన శుభశ్రీ భయంతో బైక్‌ను పక్కకు నడిపే ప్రయత్నంలో అదుపు తప్పి కిందపడింది. అప్పుడు వెనుక నుంచి వచ్చిన గణపతి వాటర్ సప్లై ట్యాంకర్ లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే శుభశ్రీని స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు ఫలించక ఆమె మరణించింది. పెండ్లి సందర్భంగా తమిళనాడు ఉప ముఖ్య మంత్రి పన్నీరు సెల్వంకు ఆహ్వానం పలుకుతూ ఏర్పాటు చేసిన అక్రమ హోర్డింగ్ ఆ యువతి ప్రాణాలు తీసింది. ప్రభుత్వ అధికారుల ఉదాసీనత, పోలీసుల నిర్లక్ష్యం, అసమర్థత వల్ల శుభశ్రీ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతికి కారణ మయ్యాయి. ఈ విషాద సంఘటన చెన్నై నగరంలోని పల్లవరమ్ రోడ్డులో జరిగింది. స్థానికంగా ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీ లో పనిచేస్తున్న శుభశ్రీ రోజువారి లాగే విధులు ముగించుకుని తన బైక్‌పై ఇంటికి వెళుతుండగా రోడ్డు మధ్యలో అనుమతి లేకుండా వివాహ ఆహ్వానం కోసం ఏర్పాటు చేసిన హోర్డింగ్ యువతి వాహనంపై పడింది. దీంతో బైక్‌తో సహా కిందపడిపోయిన శుభశ్రీ పైనుంచి ఆమె వెనుకనే వస్తున్న వాటర్ ట్యాంకర్ దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన యువతిని స్థానికులు ఆస్పత్రికి తరలించేలోగా మృతి చెందింది.

## గ్రామాల్లో క్రమంగా చైతన్యం

**పారిశుద్యంపై అధికారుల హెచ్చరికలు**

గద్వాల,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): గ్రామప్రణాళిక అమలుతో అన్ని గ్రామ పంచాయతీల్లోనూ పారిశుద్య కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారు. మొక్కలు నాటడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గంతో పాటు కోఆప్షన్ సభ్యులు, స్థాయీ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనటంతో.. పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది.గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించడం చాలా మంచి పరిణామం అని ప్రజలు అభినందిస్తున్నారు. గ్రామాలు అభివృద్ధి చెందడం ఏ ఒక్కరితోనే అయ్యే పనికాదు. ప్రతి ఒక్కరినీ 30 రోజుల ప్రణాళికలో చైతన్య పరిచారు. అధికారుల పనితీరు మెరుగుపడడంతో పాటు సర్పంచులపై బాధ్యత మరింత పెరగడంతో గ్రామాలను ఎప్పటికప్పుడు పట్టించుకుంటారు. చెత్తా చెదారం లేకుండా ఏరివేయిస్తున్నారని అన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే పల్లెల ప్రగతి సాధ్యమని అధికారులు పేర్కొన్నారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించడంతో పాటు గతకొన్ని రోజులుగా చేపట్టిన కార్యక్రమాల వివరాలను అడిగితెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు.

# పల్లెల్లో పారిశుద్య వాతావరణం

జనగామ,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): గ్రామాల్లో 30రోజుల ప్రాణిళిక కార్యక్రమాలను ఎప్పటకప్పుడు నమోదు చేస్తున్నారా.. లేదా.. అని పర్యవేక్షిస్తున్నారు.

## ప్రణాళికతో ముందుకు వస్తున్న ప్రజలు

జిల్లాలోని జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, కోఆప్షన్ సభ్యులు, స్థాయి సంఘాల సభ్యులు ఈ 30రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు. పంచాయతీ లు, అధికారులు చేపట్టిన విస్తృత ప్రచారం ప్రజల్లో చైతన్యం రగిలిస్తోంది. దీంతో గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి..

భాగస్వాములవుతున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అమలు చేస్తుండగా.. అక్టోబర్ 6నాటికి పల్లెలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో అధికారులు, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలక వర్గాలతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన స్థాయీ సంఘాల సభ్యులు, కోఆప్షన్ సభ్యులతో కలిసి పర్యటిస్తున్నారు. వీధుల్లో పాదయాత్రలు చేస్తూ.. అక్కడి సమస్యలు తెలుసుకుంటున్నారు. సమావేశాలు నిర్వహించి.. పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో పాటు గ్రామాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని కొందరు ముందుకు వస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ వీధుల్లో నెలకొన్న సమస్యలను గుర్తిస్తుండగా.. ముఖ్యంగా నాలుగు ప్రధానాంశాలపై దృష్టి సారించారు. పారిశుద్ధ్యంలో భాగంగా కూలిన ఇండ్లు, పాడుబడిన పశువుల కొట్టాలు, వీధుల్లో పిచ్చి మొక్కల తొలగింపు, పాడుబడిన బావుల పూడ్చివేత, నిరుపయోగంగా ఉన్న బోర్ల తొలగింపు, మురుగుకాల్వలను శుభ్రం చేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్యం నెలకొల్పేందుకు, సంతలు, మార్కెట్ల ప్రదేశాలను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్మాణం, తడి, పొడి చెత్త బుట్టల ఏర్పాటు, చెత్తను డంపింగ్ యార్డుల్లోనే వేసేలా స్థానికులకు ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

## ఖమ్మం ఆస్పత్రిలో అందుబాటులో రోటా వ్యాక్సిన్

ఖమ్మం,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): జిల్లా ప్రధాన ప్రభుత్వ వైద్యశాలలో చిన్నారులకు రోటా వ్యాక్సిన్‌ను అందుబాటులో ఉంచామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బీ కళావతి బాయి తెలిపారు. మూడు డోసుల్లో 14 వారాలలోపు పిల్లలకు రోటావ్యాక్సీన్ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. అదే విధంగా జ్వరపీడితులకు ఆరోగ్య సేవలందుతున్నాయని, జ్వరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. నవజాత శిశువుల నుంచి ఏడేళ్ల చిన్నారులకు రోటా వ్యాక్సిన్ ద్వారా డయేరియాను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామని అన్నారు. చిన్నపిల్లలో వచ్చే వ్యాధుల్లో డయేరియా ఒకటని, రోటా అనే వైరస్ కారణంతో పిల్లల్లో డయేరియా వ్యాప్తి చెందుతుందని అన్నారు. రోటా వ్యాక్సీన్ ద్వారా ఆ వైరస్‌ను అంతమొందించి చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకే ఈ వ్యాక్సీన్ ఉపయోగపడుతుందన్నారు. ఇకపోతే సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని 30 రోజుల గ్రామీణాభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక జిల్లా ప్రత్యేకాధికారి శ్రీరామ్ సూచించారు. రోడ్లవెంబడి చెత్తకుప్పలను తీసివేయాలని, మురుగునీరు నిల్వలు లేకుండా చూడాలని, లార్వాలను అరికట్టాలని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, బావులు మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

# పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు పరార్: ఎలక్షన్ రెడ్డి

గజ్వెల్,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని టిఆర్ఎస్ నేత ఎలక్షన్‌రెడ్డి అన్నారు. నెలరోజుల్లో గ్రామాల రూపురేఖలు మార్చి చూపించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలదేనన్నారు. మొక్కలు పెంచితే స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, పరిశుభ్రతను పాటిస్తే డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు రాకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా గ్రామాల్లోని మహిళలు, యువకులు, గ్రామస్తులు స్వచ్ఛందంగా భా గస్వాములై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ సేవకులుగా పనిచేసినప్పుడే గ్రామాలు సత్వర అభివృద్ధిని సాధిస్తాయని అన్నారు. సీఎం కేసీఆర్ అంకుఠిత దీక్షతో 30 రోజుల గ్రామ ప్రణాళిక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. శ్రమదానం కార్యక్రమాల ద్వారా ఆయా గ్రామాల ప్రజలు హరితహారం, పచ్చదనం పరిశుభ్రత, ఇంకుడుగుంతల నిర్మాణాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించా లన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలను త్వరితగతిన అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సీఎం కేసీఆర్ చూపిస్తున్న చొరవకు ప్రజలు సహకరించి గ్రామాల రూపురేఖలు మార్చుకోవాలన్నారు. ముఖ్యంగా గామాల్లో హరితహారం, పరిశుభ్రత, మురుగు కాల్వలను శుభ్ర పరుచడం, ముండ్ల పొదలను తొలిగించడం, మురుగు కూపాలు లేకుండా దొమలబెడతను నివారించడం, పురాతన బావులను పూడ్చడం తదితర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎంసీ వైస్ చైర్మన్ శ్రీశైలంగౌడ్, మల్లారెడ్డి, ఉపేందర్,మల్లేశ్, నాగయ్యగౌడ్‌తో పాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చికెన్ షాపుల్లో పాలు అమ్మడం తగదు

**–మధ్యప్రదేశ్‌లో బిజెపి ఎమ్మెల్యేల నిరసన**

భోపాల్,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): చికెన్ దుకాణాల వద్ద పాల షాపులను ఏర్పాటు చేయొద్దని మధ్యప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యేలు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మధ్యప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గిరిజన మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది. చికెన్‌తో పాటు కోడిగుడ్లు, ఆవు పాలు ఒకే దగ్గర ప్రజలు పొందేందుకు వీలుగా ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. ఈ క్రమంలో పైలట్ ప్రాజెక్టుగా భోపాల్‌లోని వైశాలినగర్‌లో ప్రారంభించారు. అయితే చికెన్, కోడిగుడ్ల దుకాణాల వద్ద ఆవు పాలను అమ్మడాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చికెన్, పాలను వేర్వేరు వాణిజ్య సంస్థలకు అప్పగించాలని, ఈ రెండు దుకాణాల మధ్య కూడా దూరం పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని బీజేపీ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో ప్రజల మత విశ్వాసాలకు భంగం కలుగుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్యేల విన్నపంపై ఆ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి లఖాన్ సింగ్ స్పందించారు. ఈ పథకం కింద ప్రజలకు ఒకే దగ్గర చికెన్, కోడిగుడ్లు, పాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అదే విధంగా గిరిజనులకు ఉపాధి దొరుకుతుందన్నారు. కడక్‌నాథ్ చికెన్‌ను కూడా ఈ చికెన్ షాపుల్లో విక్రయిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

# ధోని 12 ఏళ్ల కెప్టెన్సీపై అభిమానుల భావోద్వేగం.. ఆధిక్యంలో ఇంగ్లాండ్.. మూడో రోజు కీలకం

క్రీడలు



హైదరాబాద్: 'మహేంద్ర సింగ్ ధోని' పరిచయం అక్కర్లేని పేరు. అభిమానులు ముద్దుగా ఎంఎస్‌డీ, కెప్టెన్ కూల్ అని పిలుచుకుంటారు. ఇండియా క్రికెట్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రికార్డులు సృష్టించిన ధోని ఈ మధ్య ఆడిన మ్యాచ్‌ల్లో అంతగా రాణించలేదు. మునుపటిలా ధనాధన్ షాట్‌లు ఆడడంలేదు. కానీ, ధోని అభిమానులు మాత్రం అతడి లేని జట్టును ఊహించలేకపోతున్నారు. ఈ క్రమంలో ధోనీ కెప్టెన్ అయిన క్షణాల్ని, ఆయన సాధించిన ఘనతలు గుర్తు చేస్తూ 'హ్యాష్‌ట్యాగ్ 12 ఇయర్స్ ఆఫ్ కెప్టెన్ ధోని' పేరుతో ట్విట్టర్‌లో ట్రెండ్ సృష్టిస్తున్నారు. ధోని కెప్టెన్సీ చేపట్టిన రోజు సెప్టెంబర్ 13, 2007. ఈ రోజు సెప్టెంబర్ 13 కావడంతో ధోని జట్టులో లేకపోవడం అభిమానుల్ని కలవరపరుస్తోంది. దీంతో వారు తమ అభిమాన క్రికెటర్ సాధించిన ఘనతల్ని ట్విట్టర్‌లో పోస్టు చేస్తూ, ఆయన గురించిన కీలక అంశాలను ప్రస్తావిస్తున్నారు.

కాగా, ధోని యువ ఆటగాడిగా జట్టులోకి వచ్చిన కొన్ని రోజులకే కెప్టెన్ అయ్యాడు. అప్పటికే ఫుల్ ఫామ్‌లో ఉన్న ధోనికి సెలెక్టర్లు కెప్టెన్ భాద్యతను అప్పగించారు. జట్టులో సీనియర్ సభ్యులు సచిన్, ద్రావిడ్, కుంబ్లే, సెహ్వాగ్, గంగూలీ లాంటి హేమా హేమీలున్నప్పటికీ వారెవ్వరూ కెప్టెన్సీ స్వీకరించడానికి సుముఖత చూపించలేదు. అప్పటికే వీరంతా కెప్టెన్స్ అయిన విషయం తెలిసిందే. 2007 టీ-20 ప్రపంచకప్ టోర్నీ నుంచి కెప్టెన్‌గా ఎంపికైన ధోని మొదటి టీ-20 ప్రపంచకప్ గెలిచిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీకి ముందు ఇండియా టీ-20 మ్యాచ్‌లాడింది కేవలం ఒకటి మాత్రమే. ఈ ఫార్మాట్ ఏ మాత్ర అలవాటు లేని జట్టు ప్రపంచకప్ గెలవడం విశేషం. ఫైనల్‌లో పాక్‌ను చిత్తు చేసిన భారత్ ట్రోఫీని ముద్దాడింది.

దాంతో పాటు ధోని సారథ్యంలో ఇండియా 2011 వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్ ట్రోఫీతో పాటు రికార్డు స్థాయిలో విదేశాల్లోనూ, స్వదేశంలోనూ అన్ని ఫార్మాట్‌లలో రికార్డులు సాధించింది. ధోని టీ-20, వన్డే ఫార్మాట్‌లో 2007 నుంచి 2016 వరకు, టెస్టుల్లో 2008 నుంచి 2016 వరకు జట్టుకు సారథిగా వ్యవహరించాడు. ధోని వన్డేల్లో 10వేలకు పైగా పరుగులు చేసిన నాలుగో ఇండియన్ ప్లేయర్. ధో?ని కెప్టెన్సీ స్వచ్ఛందంగా వదులుకున్నాడు. ఐపీఎల్ లోనూ ధోని చెన్నై తరఫున అనేక రికార్డులు సాధించాడు. ధోని తరువాత కెప్టెన్ భాద్యతలు చేపట్టిన విరాట్ కోహ్లి విజయవంతంగా జట్టును ముందుకు నడిపిస్తున్న సంగతి తెలిసిందే.

ఓవల్: యాషెస్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టులో ఆతిథ్య ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 294 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 225 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో స్వల్ప ఆధిక్యాన్ని(69) సాధించిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో రెండో పూర్తయ్యే సమయానికి వికెట్ నష్టపోకుండా 9 పరుగులు చేసింది. అయితే ఇంగ్లాండ్ మూడో రోజు ఎన్ని పరుగులు సాధిస్తుందన్నది కీలకం. ఇప్పటికే 78 పరుగుల ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్ మ్యాచ్ గెలవాలంటే ఆస్ట్రేలియాకు గరిష్ఠంగా 450 పరుగుల వరకు లక్ష్యాన్ని నిర్దేశించాలి. ఈ రోజు పూర్తిగా క్రీజులో ఉండి, నాలుగో రోజు తొలి సెషన్ వరకు వికెట్లు కాపాడుకుంటే ఇంగ్లాండ్ అనుకున్నంత లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది.కెప్టెన్ రూట్, వికెట్ కీపర్ బట్లర్ తొలి ఇన్నింగ్స్‌లో అర్ధసెంచరీలతో రాణించడం ఇంగ్లాండ్‌కు శుభ పరిణామం. రెండో ఇన్నింగ్స్‌లో కూడా వారు స్థాయికి తగ్గట్లు ఆడి, మిగితా బ్యాట్స్‌మెన్ సహకరిస్తే ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ పైచేయి సాధిస్తుందనడంలో సందేహం లేదు.




# దేశంలోకి పాక్ గూఢచారి చొరబాటు

## – రాజస్థాన్‌లో అదుపులోకి తీసుకున్న బీఎస్‌ఎఫ్ సిబ్బంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ) : దేశంలోకి చొరబడిన పాకిస్థాన్ గూఢచారిని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) రాజస్థాన్‌లో అదుపులోకి తీసుకుంది. బర్మేర్‌లోని భారత్-పాక్ సరిహద్దులో అక్రమంగా చొరబడిన వ్యక్తిని పట్టుకున్న సైన్యం.. విచారణలో అతడిని పాక్ గూఢచారిగా గుర్తించారు. సరిహద్దులో బారికేడ్ల కింది నుంచి పాకుకుంటూ లోనికి చొరబడి ఉంటాడని సిబ్బంది భావిస్తున్నారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్, ఆర్మీల గురించి సమాచారం తెలుసుకోవడాని తన మేనమామ పంపినట్టు విచారణలో వెల్లడించినట్టు సమాచారం. అతడి పేరును కిశోర్‌గా పేర్కొంటున్నారు. కిశోర్‌ను తదుపరి విచారణ కోసం జైపూర్ తరలించారు.

సరిహద్దుల్లో చొరబాటుకు పాక్ ఆర్మీ కూడా అతడికి సాయం చేసినట్లు బీఎస్ఎఫ్ వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌లోని ఖొఖ్రాపర్ వరకు రైలులో వచ్చిన గూఢచారి.. అక్కడి నుంచి పాక్ ఆర్మీ సాయంతో సరిహద్దు దాటినట్లు విచారణలో వెల్లడించాడు. అయితే మూడు రోజుల పాటు విచారించినా అతడు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో తదుపరి విచారణ నిమిత్తం జైపూర్‌కు తరలించారు. బర్మేర్ వద్ద దేశంలోకి చొరబడ్డ నిందితుడిని తొలుత గ్రామస్థులు పట్టుకుని భద్రతా దళాలకు అప్పగించాయి. సరిహద్దుల్లోని అడవుల్లో భద్రతా సిబ్బంది తన కదలికలను గుర్తించకుండా ఉండేందుకు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించినట్టు సైన్యం తెలిపింది. సెప్టెంబరు తొలివారంలో కశ్మీర్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు పాక్ జాతీయులను సైన్యం పట్టుకున్న విషయం తెలిసిందే. దేశంలోకి చొరబడేందుకు 50 మంది లష్కరే తొయిబా ఉగ్రవాదులు సిద్ధంగా ఉన్నట్టు విచారణలో ఈ ఇద్దరూ వెల్లడించారు. అంతేకాదు, పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐ సాయంతో ఉగ్రవాదులు చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని దర్యాప్తులో వెల్లడించినట్టు సైన్యం పేర్కొంది. ఖలీల్ అహ్మద్, మోజమ్ ఖోకర్‌లు కచర్బన్ పోస్ట్ వద్ద పాక్ ఆర్మీ సాయంతో దేశంలోని చొరబడేందుకు ప్రయత్నించి చిక్కారు.

# తెలంగాణ ఉద్యమంలో గులాబీ జెండా ఎత్తాం

## అలుపెరుగని పోరాటంతో అనుకున్నది సాధించాం

## కెసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగిన వీరులం: వినయ్

వరంగల్, సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): ఎన్నో అవమానాలు ఎదుర్కొని గులాబీ జెండాను ఎత్తుకుని సమైక్య వాదులకు వ్యతిరేకంగా పోరాడామని.. తమకు పదవులు ముఖ్యం కాదని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ స్పష్టం చేశారు. తెలంగాన కోసం ఎత్తిన జెండా దించకుండా కెసిఆర్నాకత్వంలో పోరాడమని అన్నారు. తెలంగాణ సాధనలోఎక్కడా రాజీపడకుండా ముందుకు సాగామని అన్నారు.తన సోదరుడు దాస్యం ప్రణయ్ భాస్కర్ చనిపోవడంతో తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏకైక టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉద్యమంలో పాల్గొన్నానన్నారు. సమైక్య రాష్ట్రంలో ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొన్నామని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హన్మకొండలో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి 3 వందల కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని వినయ్ భాస్కర్ అన్నారు. జిల్లాలోని చారిత్రక ప్రదేశాల అభివృద్ధికి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. త్వరలోనే జిల్లాలో జర్నలిస్టుల సమస్యలను మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌తో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారు. వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మీట్ ది ప్రెస్ కార్యక్రమం జరిగింది. ఇందులో ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, జర్నలిస్ట్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# దోమల నివారణ చర్యలు చేపట్టండి

## ఫాగింగ్ యంత్రాలను వెంటనే సమకూర్చుకోవాలి

## జ్వరాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

## సిబ్బంది కొరతను అధికారులు స్థానికంగా పరిష్కరించుకోవాలి

## అధికారులతో సమీక్షలో మంత్రి ఈటెల రాజేందర్

కరీంనగర్, సెప్టెంబర్14 (నేటినిజం ప్రతినిధి): డెంగ్యూ, మలేరియా దోమల నివారణ కోసం అవసరమైన పారిశుధ్యం, ఫాగింగ్ యంత్రాలను వెంటనే సమకూర్చుకోవాలని వైద్యఆరోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ అధికారులను ఆశించారు. ఆస్పత్రుల్లో ఔషధాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది కొరతను అధికారులు స్థానికంగా పరిష్కరించుకోవాలని ఈటెల సూచించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, అధికారులతో విషజ్వరాలపై మంత్రి ఈటెల రాజేందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తాత్కాలిక ప్రాతిపదికన ఆస్పత్రుల్లో వైద్య సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. గ్రామాల పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సరిగా పనిచేస్తే జిల్లా ఆస్పత్రులపై భారం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. జ్వరపీడితులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలీసా పరీక్ష జరిపిన తరువాతనే డెంగీపై ప్రకటన చేయాలని ప్రైవేటు ఆస్పత్రులకు మంత్రి సూచించారు. డెంగీ, విషజ్వరాలపై డీహెచ్ఎంవో ద్వారా ప్రకటన విడుదల చేయాలని తెలిపారు. రాష్ట్రంలో జ్వరాలుపెరిగిన మాట వాస్తవమేనని అన్నిప్రభుత్వ ఆస్పత్రుల్లో మందుల నిల్వలు ఉన్నాయని కొరత లేదని ఈటలరాజేందర్ స్పష్టంచేశారు. రాష్ట్రంలో డెంగ్యూలేదని మలేరియా, టైఫాయిడ్ మాత్రమే ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో 99శాతం సాధారణ జ్వరాలే ఉన్నాయని మంత్రి తెలిపారు. పంచాయితీరాజ్ సిబ్బంది, ఆశావర్కర్ల సమన్వయంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు సరిగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో ఆత్యాధునిక ల్యాబ్ పరికాలు ఏర్పాటుచేస్తామనారు. రాబోయేరోజుల్లో హైదరాబాద్ నగరానికి వెళ్లకుండా జిల్లా ఆస్పత్రులను ఆధునీకరిస్తామనిమంత్రి వెల్లడించారు. కొన్నిరాజకీయ పార్టీలు భూతద్దంలో చూస్తున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో వ్యాధులు విజృంభిస్తున్ననేపథ్యంలో వైద్యులు సెలవులురద్దుచేసుకుని రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డయాలసిస్‌రోగులుఎదుర్కొంటున్న సమస్యలను ముఖమంత్రి దృష్టికి తీసుకువెళతానని అన్నారు. వారికి కూడా పెన్షన్ అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమైక్య రాష్ట్రంలో ఒక్క మెడికల్‌కళాశాల కూడా రాలేదని, తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రానికి నాలుగు మెడికల్ కాలేజీలు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. గోదావరిఖని లేదా మంచిర్యాలలో మెడికల్‌కాలేజీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు.



. విషజ్వరాలపై కరీంనగర్‌లో అధికారులతో సమీక్షించిన మంత్రి ఈటెల రాజేందర్

# మహబూబ్‌నగర్‌లో కిడ్నాప్ కలకలం

## – ఆటో నుంచి దూకి తప్పించుకున్న బాలిక

## – బాలిక సమాచారంతో వెంబడించి పట్టుకున్న స్థానికులు

## – ఇద్దరు యువకులను పోలీసులకు అప్పగింత

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 14(ఆర్ఎన్ఎ) : మహబూబ్‌నగర్ జిల్లాలో కిడ్నాప్ కలకలం రేపింది. అమన్‌గల్‌లో బాలికను కిడ్నాప్ చేసేందుకు కొంతమంది యువకులు యత్నించటం స్థానికంగా భయాందోళనకు గురిచేసింది. తల్లకుంటపల్లి నార్లకుంట తండాకు చెందిన బాలిక పదవ తరగతి చదువుతుంది. స్కూల్ నుంచి ఇంటికి వస్తున్న బాలిక ఆటో కోసం ఎదురు చూస్తోంది. దీన్ని గమనించిన ఇద్దరు యువకులు ఆటో వచ్చి బాలికను ఎక్కించుకున్నారు. తరువాత బాలికతో సదరు యువకులిద్దరు అసభ్యంగా ప్రవర్తించటంతో వెంటనే అనుమానం వచ్చి అప్రమత్తమైన బాలిక ఆటోలో నుంచి దూకేసింది. స్పీడ్ గా వెళుతున్న ఆటోనుంచి దూకేయటంతో బాలికకు గాయాలయ్యాయి. బాలిక కేకలతో స్థానికులు వెంటనే స్పందించారు. పరుగు పరుగున వచ్చి.. ఏం జరిగిందని అడగటంతో విషయం తెలిపింది. దీంతో ఆటోను వెంబడించి నిందితులిద్దరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువకులిద్దరితో పాటు ఆటో డ్రైవర్ ను కూడా అరెస్ట్ చేశారు. అనంతరం విచారణ చేపట్టగా..ఇద్దరు యువకుల్లో ఒకరు హైదరాబాద్ కు చెందిన షరీఫ్ గా గుర్తించారు. షరీఫ్ మరో యువకుడు మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డారనీ, ఒంటరిగా వెళ్లే మహిళలను యువతులను వేధించటం, వీలైతే వారిని కిడ్నాప్ చేస్తుంటారని పోలీసులు తెలిపారు. వీరిద్దరూ గతంలో ఎటువంటి నేరాలకైనా పాల్పడ్డారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# అప్పు చెల్లించలేదని దంపతుల దారుణ హత్య

## –స్నేహితుడే దారుణానికి ఒడిగట్టిన ఘాతుకం

న్యూఢిల్లీ,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): అప్పు చెల్లించలేదన్న ఆక్రోశంలో తాగినమైకంలో ఓ వ్యక్తి దంపతలను అతి కిరాతకంగా చంపేశాడు. స్నేహితుడే ఈ ఘాతుకానికి పాల్పడడం కలకలం రేపింది. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దారుణ సంఘటన గుర్గావ్‌లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. విక్రమ్ సింగ్(31), ఆయన భార్య జ్యోతి, ఏడేళ్ల కుమారుడు కలిసి ఓ అద్దె గదిలో నివాసముంటున్నారు. విదేశాల్లో ఉద్యోగం కోసం విక్రమ్ సింగ్.. స్నేహితుడైన అభినవ్ నుంచి రూ. 1.5 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అయితే ఉద్యోగం రాలేదు. డబ్బు కూడా అయిపోయింది. తన డబ్బు తనకు ఇవ్వాలని విక్రమ్‌తో అభినవ్ గురువారం రాత్రి గొడవపడ్డాడు. ఈ క్రమంలో కోపంతో ఉన్న అభినవ్.. విక్రమ్‌ను కత్తితో పొడిచి చంపాడు. తన భర్తను చంపొద్దని వేడుకున్న జ్యోతిని కూడా దారుణంగా చంపేశాడు అభినవ్. ఇదంతా విక్రమ్, జ్యోతి దంపతుల ఏడేళ్ల కుమారుడి ముందే జరిగింది. బాలుడి అరుపులు విన్న స్థానికులు ఆ ఇంటి వద్దకు చేరుకున్నారు. రక్తపు మడుగులో పడిపోయిన విక్రమ్, జ్యోతిని చూసి స్థానికులు ఆవేదన చెందారు. అక్కడే ఉన్న అభినవ్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే గొడవ కంటే ముందు అభినవ్, విక్రమ్ కలిసి మద్యం సేవించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# నిమజ్జనంలో వ్యక్తి మృతి

కామారెడ్డి, సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): గణెశిష్ నిమజ్జన కార్యక్రమంలో అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అపశ్రుతులు తలెత్తుతూనే ఉన్నాయి. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం రామక్కపల్లి గణెశిష్ నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. కరెంట్‌షాక్‌తో దాసరి బాలు (40) అనే వ్యక్తి మృతి చెందడంతో స్థానికంగా విషాదం నెలకొంది.

# 26 నుంచి బ్యాంకుల సమ్మె

## ఉమ్మడిగా నోటీసు ఇచ్చిన సంఘాలు

హైదరాబాద్, సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): ప్రభుత్వ రంగంలోని 10 బ్యాంకులను నాలుగు పెద్ద బ్యాంకులుగా కన్సాలిడేట్ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా ఈ నెల 26 నుంచి రెండు రోజుల పాటు సమ్మె చేయనున్నట్టు బ్యాంకు అధికారుల సంఘాలు తెలిపాయి

.ఈ మేరకు బ్యాంకు అధికారుల సంఘాలు

ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ కు ఉమ్మడిగా నోటీసు పంపాయి. అటు బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణం పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, నగదు లావాదేవీల వ్యవధిని తగ్గించాలని, నియంత్రిత పని గంటలు అమలు పరచాలని ఆయా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 25 అర్ధరాత్రి నుంచి 27 అర్ధరాత్రి వరకు సమ్మె చేయనున్నట్టు ప్రకటించాయి. బ్యాంకుల విలీనం ప్రక్రియను నిరసిస్తూ ఈ నెల 20న పారమెంటు భవనం ఎదుట ధర్నా చేయనున్నట్టు బ్యాంకు యూనియన్ల ఐక్యవేదిక ప్రకటించింది. ధర్నా అనంతరం ఆర్థికమంత్రికి తాము వినతిపత్రం సమర్పిస్తామని తెలిపింది. ఆంధ్రాబ్యాంకు సహా దేశంలోని 10 పెద్ద బ్యాంకులను విలీనం చేసి నాలుగు బ్యాంకులుగా మార్చనున్నట్టు ప్రభుత్వం గత నెల 30న ప్రకటించింది.

సినిమా

# 'ఒరేయ్ .. బుజ్జిగా'లో రాజ్ తరుణ్



కొద్ది రోజుల క్రితం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌కి వంద అడుగుల రహదారి మలుపువద్ద ఉన్న గోడని రాజ్ తరుణ్ తన కారుతో గుద్ది వార్తలలో నిలిచిన విషయం తెలిసిందే. ఈ వివాదం మరింత ముదురుతున్న క్రమంలో రాజ్ తరుణ్ సోషల్ మీడియా ద్వారా క్లారిటీ ఇచ్చి వివాదానికి చెక్ పెట్టాడు. కట్ చేస్తే ఈ కుర్ర హీరో గుండె జారి గల్లంతయిందే(2013), ఒక లైలా కోసం(2014) వంటి చిత్రాలను తెరకెక్కించి మంచి ప్రశంసలు అందుకున్న విజయ్ కుమార్ కొండతో సినిమా చేయబోతున్నట్టు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి ఒరేయ్ బుజ్జిగా అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు తాజాగా ప్రకటించారు. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఐదేళ్ల తర్వాత విజయ్ కుమార్ కొండ మళ్ళీ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై చాలా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రాజ్ తరుణ్ ఇద్దరి లోకం ఒకటే అనే సినిమా చేస్తున్నాడు. ఇందులో షాలిని పాండే కథానాయికగా నటిస్తుంది. అతి త్వరలోనే ఈ మూవీ విడుదల కానుంది.

# ఆకట్టుకుంటున్న 'ది స్కై ఈజ్ పింక్' ట్రైలర్



ఒకప్పుడు బాలీవుడ్ చిత్రాలతో అలరించిన ప్రియాంక చోప్రా ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలు చేస్తుంది. మూడేళ్ళ తర్వాత హిందీలో ది స్కై ఈజ్ పింక్ అనే చిత్రంలో నటించింది ప్రియాంక. ఈ చిత్రంలో ఫర్హాన్ అక్తర్ కథానాయకుడిగా నటించారు . ఇందులో ప్రియాంక 21ఏళ్ల కూతురున్న తల్లి పాత్రలో కనిపించడమే కాకుండా సినిమా మొత్తం మీద నాలుగు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నట్టు సమాచారం. సోనాలి బోస్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ది స్కై ఈజ్ పింక్' చిత్రంలో జైరా వసీమ్ కూడా ముఖ్య పాత్రలో నటిస్తుంది. ప్రియాంక తల్లిగా జరీనా నటిస్తుంది. అక్టోబర్ 11,2019న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని మేకర్స్ భావిస్తున్నారు. తాజాగా చిత్ర ట్రైలర్ విడుదల చేశారు.మూడు నిమిషాల నిడివిగల ట్రైలర్ లో అయేషా అనే పాత్ర పోషిస్తున్న జైరా తన తల్లిదండ్రులు పాండా (ఫర్హాన్) మరియు మూస్ (ప్రియాంక)ల ప్రేమకథను వివరిస్తుంది. తల్లి తండ్రుల రొమాన్స్‌తో పాటు తను పడ్డ బాధలని కూడా వివరించింది. ఐషా తీవ్రమైన రోగనిరోధక లోపంతో బాధ పడుతున్నప్పుడు వారు తమ కుమార్తెను కాపాడటానికి పడ్డ ఇబ్బందులు చూపించారు. ట్రైలర్ ఎంతగానో ఆకట్టుకుంటుంది. అయేషా చౌదరి జీవిత నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించగా, చిన్న వయసులో రోగ నిరోధక శక్తి చాలా తక్కువగా ఉన్నప్పటికీ, అసలు బ్రతకడమే కష్టమని డాక్టర్స్ చెప్పిన అన్నింటిని అధిగమించి మోటివేషనల్ స్పీకర్‌గా, ఒక పుస్తక రచయితగా కూడా తన ప్రతిభ చాటుకుంది అయేషా చౌదరి. ఫర్హాన్ అక్తర్, ప్రియాంక చోప్రాలు 2005లో దిల్ దఢ్ఖనే దో అనే చిత్రంతో తొలిసారి ప్రేక్షకుల ముందుకు రాగా, ది స్కైజ్ ఈజ్ పింక్ వీరిద్దరు కలిసి నటిస్తున్న రెండో చిత్రం

# డెంగ్యూ నివారణ కేంద్రంగా పాలమూరు

## ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించండి

## కలెక్టర్‌తో కలసి నివారణ చర్యలకు దిగిన మంత్రి శ్రీనివాస్ గౌడ్




2. పాలమూరులో డెంగ్యూ నివారణ కార్యక్రమంలో భాగంగా మురికి గుంటల్లో దోమల నివారణ మందు జల్లే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస గౌడ్. చిత్రంలో కలెక్టర్ రోనాల్డ్ రాస్ కూడా ఉన్నారు.

మహబూబ్‌నగర్, సెప్టెంబర్14 ( ఆర్‌ఎన్‌ఎ): మున్సిపల్ సిబ్బంది వారం రోజుల్లో పట్టణం మొత్తం డెంగ్యూ పై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏ ఇంటి దగ్గర అయినా నిర్లక్ష్యంగా నీటి నిల్వలు ఉండి ఉంటే అలాంటి వాటిని పారబోయాలని సూచించారు. తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని పట్టణ వాసులకు పదే పదే గుర్తు చేయాలన్నారు. జిల్లా కేంద్రాన్ని డెంగ్యూ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చర్యలు వేగవంతం చేశారు. శనివారం కలెక్టర్ రోనాల్డ్ రోస్ తో కలిసి జిల్లా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి డెంగ్యూ నివారణకు చేపట్టాల్సిన చర్యల పై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో డెంగ్యూ నివారణ చర్యలకు కదిలిన సిబ్బంది ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందే విధానాన్ని ఇంటింటికి వెళ్లి వివరించి డెంగీ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించే కరపత్రాన్ని ఇంటి తలుపు కు అంటించాలన్నారు. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోనే అత్యధికంగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీకి చెత్త సేకరణ వాహనాలను తీసుకువచ్చామని వాటిని పూర్తిస్థాయిలో వినియోగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వారం రోజుల తర్వాత ఒక్క డెంగ్యూ కేసు కూడా నమోదు కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణ ప్రభుత్వ బాధ్యత ఒక్కటే కాదని పౌరులు కూడా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి డెంగ్యూ నివారణలో కలిసి రావాలన్నారు. అనంతరం ఆయన మున్సిపల్ కార్యాలయం నుండి అశోక్ టాకీస్ చౌరస్తా వరకు పారిశుద్ధ్య చర్యలు పరిశీలించారు. రహదారులపై నిల్వ ఉన్న నీటిలో స్వయంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ దోమల నివారణ మందు స్ప్రే చేశారు.

# ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన

## పోలీసుల తీరుపై మండిపడ్డ జనం

పాట్నా,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): బీహార్‌లో ఓ పోలీసు వాహనంపై జనం తిరగబడ్డారు. సీటు బెల్టు పెట్టుకోకుండా.. వాహనాన్ని నడుపుతున్న పోలీసులపై జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మీరెందుకు సీటు బెల్టు పెట్టుకోవడం లేదని నిలదీశారు. వాహనం మీదకు వస్తూ తీవ్ర స్థాయిలో జనం దుర్భాషలాడారు. దీంతో వాహనం నడుపుతున్న పోలీసు సీటు బెల్టు పెట్టుకోవాల్సి వచ్చింది. ట్రాఫిక్ నియమావళిని ఉల్లంఘిస్తున్న వాహనదారులపై భారీ జరిమానాలు వసూల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో పోలీసుల్ని జనం తమదైన శైలిలో ప్రశ్నించారు.

# ఆయిల్ కంపెనీల్లో భారీ అగ్నిప్రమాదం

## –డ్రోన్లతో దాడి చేసినట్లు గుర్తించిన సౌదీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): ప్రపంచంలోని అతి పెద్ద చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడులు జరిగి భారీ మంటలు చెలరేగాయి. శనివారం తెల్లవారుజామున తూర్పు సౌదీ అరేబియాలోని బుఖ్యాఖ్ వద్ద ఉన్న చమురు శుద్ధి కర్మాగారంలో భారీ ఎత్తున మంటలు చెలరేగినట్లు దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. మంటల కారణంగా ఆకాశంలో దట్టమైన పొగ ఏర్పడిందని, మంటలు చెలరేగినపుడు కాల్పుల శబ్దం వినిపించిందని అక్కడి వార్తాసంస్థలు తెలిపాయి. ఆరాంకో కంపెనీకి చెందిన ఈ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడులు జరిగినట్లు మంత్రిత్వ శాఖ ప్రకటించినప్పటికీ దాడికి బాధ్యులెవరో మాత్రం వెల్లడించలేదు. ఈ ప్లాంటులో రోజుకు దాదాపు 70 లక్షల బ్యారెళ్ల ముడి చమురును శుద్ధి చేయగల సామర్థం ఉంది. సౌదీ రాజధాని రియాధ్‌కు 330 కిలోమీటర్ల దూరంలో బుఖ్యాఖ్ ఉంది. ఇంధన సంస్థలో ఉన్న రెండు కేంద్రాల నుంచి భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. అయితే డ్రోన్లతో ఇంధన కేంద్రాలను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. స్థానిక మంత్రి ఒకరు మీడియాతో ఈ విషయాన్ని కూడా వెల్లడించారు. అబ్‌కయిక్, ఖుర్యాస్‌లో ఉన్న రెండు కేంద్రాల్లో చెలరేగిన మంటల్ని ఆర్పేందుకు ఇండస్ట్రియల్ సెక్యూర్టీ టీమ్ ప్రయత్నిస్తున్నది. ఇటీవల యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్ .. డ్రోన్ దాడులతో హల్‌చల్ చేశారు. గతంలోనూ ఈ కంపెనీపై మిలిటెంట్లు దాడి చేశారు. అయితే ప్రస్తుతం ఎవరు దాడి చేశారన్న విషయాన్ని వెల్లడించలేదు.

# ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ మృతి

రాయ్‌పూర్,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఓ మావోయిస్ట్ మృతి చెందాడు. బీజాపూంలో శనివారంఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు హతం అయాడు. పున్నూరు వద్ద మావోయిస్టులు ఉన్నట్లు బలగాలకు సమాచారం అందడంతో తెల్లవాంజాము నుంచి అక్కడ కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఎదురు కాల్పులు చోటు చేసుకోగా, ఓ మావోయిస్టు హతమయ్యాడు. ఈ ఎదురుకాల్పులు ఉదయం 8:30 గంటల నుంచి 9 గంటల మధ్య కొనసాగాయి. కాల్పులు జరిగిన ప్రాంతంలో.315 బోర్ రైఫిల్‌ను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది.

# మహిళా హోంగార్డు సమయస్ఫూర్తి

## –తప్పిన ట్రక్కు ప్రమాదం

న్యూఢిల్లీ,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): ఒక మహిళా హోం గార్డు సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో భారీ ప్రమాదం తప్పింది. ఆ హోం గార్డు కారణంగా ఘజియాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ(జిడిఎ)కి చెందిన 15 మంది సిబ్బందితో వెళుతున్న ట్రక్కు పెను ప్రమాదం నుంచి బయటపడింది. ఈ నెల 9న జిడిఎకి చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు సిబ్బంది విజయ్‌నగర్‌లోని అక్బంపూర్–బెహ్రాంపూర్ రోడ్డులో కొన్ని దుకాణాలను సీజ్ చేయడానికి వెళ్లారు. మధ్యాహ్నం పని ముగించి తిరిగి వస్తుండగా ఆ ట్రక్కు డ్రైవర్ గుండెపోటుకు లోనై స్టీరింగ్ పైన వాలిపోయాడు. పక్కన కూర్చున్న 34 ఏళ్ల మహిళా హోంగార్డు మంజు ఉపాధ్యాయ ఇది చూసి డ్రైవర్ రిషి పాల్‌ను లేపడానికి ప్రయత్నించారు. ఇంతలో ఎదురుగా కరెంట్ స్తంభం వద్ద ఆడుకుంటున్న కొంతమంది పిల్లలు కనిపించారు. వారిని అక్కడ నుంచి తొలగిపోవాలని ఆమె పెట్టిన కేకలు వారికి వినిపించలేదు. దీంతో ఆమె స్టీరింగ్‌ను గట్టిగా పట్టుకుని కాలితో బ్రేకులు అదిమారు. పెద్ద కుదుపుతో వాహనం ఆగిన వెంటనే ఆమె ఇగ్నిషన్‌ను ఆపివేశారు. ట్రక్కు ఆగడంతో ట్రక్కులో వెనుక ఉన్న అధికారులు, సిబ్బంది పరుగున వచ్చి డ్రైవర్ రిషి పాల్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. మీరట్‌కు చెందిన మంజు ఉపాధ్యాయ సోషియాలజీలో పిజి చేశారు. ఘజియాబాద్‌లోని వేర్వేరు సివిల్ పోలీసు స్టేషన్లలో ఆమె పనిచేశారు. సకాలంలో సమయస్ఫూరితో ఆమె వ్యవహరించిన తీరుతో సిబ్బందితో పాటు మాత్రమే కాక పిల్లల ప్రాణాలు కూడా దక్కాయని, డ్రైవర్ కుటుంబానికి తగిన నష్టపరిహారం అందచేస్తామని జిడిఎ కార్యదర్శి ఎస్‌కె రాయ్ తెలిపారు.

# ఎన్‌సిపికి మరో భారీ షాక్

## బిజెపిలో చేరిన పార్టీ ఎంపి ఉదయన్‌రాజే భోస్లే

## అత్యంత సంపన్న ఎంపిగా రికార్డు

న్యూఢిల్లీ,సెప్టెంబర్14 (ఆర్ఎన్ఎ): ఎన్‌సిపికి మరో భారీ షాక్ తగిలింది. పార్టీకి చెందిన ఎంపి భోసలే బిజెపిలో చేరారు. ఛత్రపతి శివాజీ వంశస్థుడు, ఎన్‌సీపీ ఎంపీ ఉదయన్‌రాజే భోసలే భారతీయ జనతా పార్టీలో చేరారు. శనివారం ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. తాను బీజేపీలో చేరబోతున్నానని, ఎన్‌సీపీ ఎంపీ పదవికి కూడా రాజీనామా చేసినట్లు భోసలే శుక్రవారం తెలిపారు. ఈ నేపథ్యంలోనే శనివారం ఉదయం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను కలిసి తన రాజీనామా లేఖను అందించారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విధానాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరుతున్నాని.. ఇప్పటి నుంచి బీజేపీ నేతగా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తానని ప్రకటించారు. అంతకుముందు భోసలే..ఫడణవీస్‌తో కలసి ఢిల్లీ చేరుకున్నారు.

ఎన్‌సీపీకి రాజీనామా చేయడానికి ముందు ఆయన గురువారం ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్‌తో సమావేశ మయ్యారు. మహారాష్ట్రలోని సతారా లోక్‌సభ నియోజకవర్గం నుంచి భోస్లే ఎన్‌సీపీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ వలసలు జోరందుకున్నాయి. ఎన్‌సీపీ, కాంగ్రెస్ పార్టీ నుంచి బలమైన నేతలను బీజేపీ తమ పార్టీలోకి ఆహ్వానిస్తోంది.

ఇటీవల ఎన్సీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన భోంస్లే.. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో శనివారం కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ, అమిత్ షా నాయకత్వంలో దేశ అభివృద్ధి పథకంలో దూసుకుని పోతోందని అన్నారు. ఫడ్నవిస్‌తో కలిసి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామినైతానని తెలిపారు. కాగా ఆయన రాజీనామాతో ఎన్సీపీ, కాంగ్రెస్ శ్రేణులు విస్మయానికి గురయ్యారు. కీలకమైన అసెంబ్లీ ఎన్నికల ముందు సీనియర్ నేతలు ఇలా పార్టీని వీడటం నేతలను కలవరానికి గురిచేస్తోంది. కాగా రాష్ట్ర అసెంబ్లీకి త్వరలోనే ఎన్నికలు జరుగనున్నాయి. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరి కంటే సంపన్నుడిగా ఎంపీ ఉదయన్‌రాజే భోంస్లే నిలిచిన విషయం తెలిసిందే. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తరఫున సతారా నుంచి మళ్లీ పోటీ చేస్తున్న ఆయన.. తనకు రూ.199 కోట్ల ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రూ.185.5 కోట్ల విలువైన స్థిరాస్తులు, రూ.13.38కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యుల పేరిట రూ.89 లక్షల డిపాజిట్, రూ.1.45 కోట్ల మేర షేర్లు ఉన్నాయి.

# ఇద్దరు తాసిల్దార్లకు నోటీసులు

## విధి నిర్వహణలో నిర్లక్ష్యంతో చర్య

రంగారెడ్డి,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): సకాలంలో మ్యుటేషన్ కేసులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఇద్దరు తహసీల్దార్లకు షాద్‌నగర్ ఆర్డీఓ కృష్ణ షోకాజ్ నోటీసులు జారీచేశారు. 15 రోజుల్లో పరిష్కారం చేయాల్సిన ఈ కేసులను రోజుల తరబడి పెండింగ్‌లో ఉంచడంతో ఆర్డీఓ ఈ నిర్ణయం తీసుకున్నారు. 15 రోజుల్లో మ్యుటేషన్ల పక్రియ పూర్తి చేయాలని అప్పటి జాయింట్ కలెక్టర్, ప్రస్తుత ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ హరీష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ నిబంధనలను అమలు చేయాల్సిన కేశంపేట ఇన్‌చార్జి తహసీల్దార్ బి.ఆంజనేయులు, కొందుర్గు తహసీల్దార్ ఎం.కృష్ణారెడ్డి పెడచెవిన పెట్టారు. కేశంపేటలో 216, కొందుర్గు మండలంలో 134 మ్యుటేషన్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఆర్డీఓ ఆ ఇద్దరు తహసీల్దార్లకు నోటీసులు ఇచ్చారు. నిర్దేశిత గడువులోగా కేసులను పరిష్కరించడంలో ఎందుకు విఫలమయ్యారో పేర్కొంటూ 24 గంటల్లోగా వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని సూచించారు. లేకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మోడీ జన్మదినోత్సవంతో బిజెపి సేవా సప్తాహ్

## ఎయిమ్స్‌లో ఫ్లోర్‌ను శుభ్రం చేసిన అమిత్షా, నడ్డా

న్యూఢిల్లీ,సెప్టెంబర్14(ఆర్ఎన్ఎ): ఈనెల 17వ తేదీన ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బిజెపి నేతలు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టారు.

మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా సేవా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా శనివారం కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డాలు.. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉన్న ఓ ఫ్లోర్‌ను ఊడ్చారు. సేవా సప్తాహ్‌లో భాగంగా హాస్పటల్‌ను శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నట్లు షా తెలిపారు. దేశ సేవ కోసమే ప్రధాని మోదీ తన జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన పేదల కోసమే పనిచేశారని షా అన్నారు. అందుకే మోదీ బర్త్‌డే సెలబ్రేషన్స్‌ను.. సేవా సప్తాహ్ పేరుతో నిర్వహించనున్నట్లు అమిత్ షా చెప్పారు. అంతకముదు హాస్పటల్లో చిన్నపిల్లలు చికిత్సపొందే వార్డుకు వెళ్లిన షా.. అక్కడ వారికి పండ్లు పంపిణీ చేశారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.